# మూలికా వైద్య చింతామణి



వైద్యరత్న
మల్లిపెద్ది రామకృష్ణ

# మూలిక విషయములు


| విషయము | పేజీ |
|---|---|
| 1. జీర్ణకాలు (Digestion) | 9 |
| 2. జీర్ణశక్తినిచ్చునవి (Digestive power) | 10 |
| 3. జ్ఞాపకశక్తి కల్గించునవి (Memory) | 11 |
| 4. జ్వరమును పోగొట్టునవి (Antipyretics) | 12 |
| 5. తత్త్వము మార్చునవి (Alternative system) | 14 |
| 6. తత్త్వమును మృదువు పరచునవి (Soothing the system) | 15 |
| 7. తలనొప్పి (Head ache) | 16 |
| 8. తామర (Ringworm) | 18 |
| 9. తెలదబ్బ (Lungs) | 19 |
| 10. తేలు విషము (Scorpion poison) | 20 |
| 11. తెల్లకుసుమ (White Leucorrhea) | 22 |
| 12. దంతములు (Teeth) | 23 |
| 13. కోరింత దగ్గు (Whooping cough) | 26 |
| 14. దద్దుర్లు (Eruptions in skin) | 27 |
| 15. దాహము (Thirst) | 28 |
| 16. దురద - సర్పి (Itching Sensation) | 30 |
| 17. దోమలు - ఈగలు (Mosquitoes, Flies) | 31 |
| 18. దుర్గంధము పోగొట్టునవి (Bad Smell) | 31 |

19. దేహపుష్టికరములు (Corpulence) 32
20. దేహబలము (Strength to body) 33
21. దేహములోని మలము దుష్టజలము (Bad maller and water) 35
22. దోషజ్వరము (Typhoid) 37
23. దగ్గు (Cough) 38
24. నడుమునొప్పి (Waist pain) 39
25. నత్తి (Stammering) 40
26. నడుముకు సత్తువచేయునవి (Waist tonies) 40
27. నరములకు సత్తువ (Nervine tonies) 41
28. నల్లదబ్బ (Spleen) 42
29. నాడాపాము (Tapeworm) 43
30. నాలికురుపు (Guinea worm) 44
31. నాలుక (Tongue) 45
32. నాసిక సీనరోగము (Nose) 46
33. నిదుర (Sedatives) 47
34. నపుంసకత్త్వము పోగొట్టునవి (Impotance regression) 48
35. దుష్టవ్రణములు 49
36. నీళ్లవిరోచనములు (Loose motions) 51
37. నేత్రములు (Eyes) 51
38. నేత్రరోగములు (Eye-diseases) 53
39. నేత్రములకు బలకారులు (Strength to eyes) 55
40. నోటిలోఅగు పొక్కులు, పుండ్లు (Vesicles) 56
41. నొప్పిని పోగొట్టునవి (Alleviate pain) 57
42. నోటి దుర్గంధము (Foulsmell of mouth) 59
43. నోటి పూత (Mouth Ulcers) 60
44. నిస్త్రాణ - నీరసము (Debility) 61
45. పడిశము (Cold) 62
46. డొక్కలో నొప్పి 62
47. పిప్పిపన్ను (Decayed teeth) 63
48. పరిణామశూల (Gartititis) 65
49. పక్షవాతము (Paralysis) 66
50. పాలుపడునవి (Breast Milk) 68
51. పాండురోగము (Anaemia) 69
52. పాలు హరించునవి (Cheeking breast milk) 71
53. పార్శ్వనొప్పి (Hemicrania) 71
54. పీనసరోగము (Ozoena) 72
55. పుంస్త్వము హెచ్చించునవి (Manhood) 73
56. పుట్టవ్రణము (Cancer) 74
57. పురాణ జ్వరములు (Chronic fever) 75
58. పులిపిరికాయులు (Warts, corns) 76
59. పెట్టుడుమందు 76
60. ప్రసవస్త్రీల రక్తము (Discharge) 77

61. పేలు హరించునవి (Lice Killers) 78
62. పైత్యహరములు (Billions) 79
63. పొక్కులు (Vesicles) 80
64. పొట్టను మృదువుపరచునవి (Soothing of stomach) 81
65. పొట్టలోని వాతము (Carminatives) 82
66. పొడిదగ్గు (Dry Cough) 83
67. ప్రమేహహరములు (Gonorrhea) 84
68. ప్రేగులు (Intestines) 88
69. బలకారులు (Strength tonics) 89
70. బహిష్టునొప్పి (Menstrual Pain) 90
71. బాలపాప (Infantile convulsions) 92
72. బిడ్డల అజీర్తి (Indigestion of children) 93
73. బిడ్డల కడుపు పెరుగుట (Enlargement of abdomine) 94
74. భయహరములు (Fearlessness) 95
75. బిడ్డల జ్వరములు (Chronic fevers) 95
76. బిడ్డలు త్వరగామాట్లాడుట (Speech) 96



# మూలికా వైద్యచింతామణి

## జీర్ణకారులు

- అంజీర (ఎండుది) పండు, కర్బూజపండు, కొబ్బరి, తియ్య దానిమ్మ ద్రాక్ష, జామ జీర్ణకారులు.
- హింగుపత్రము (ఇంగువచెట్టు) ఆకు చూర్ణము 4 గ్రా॥ జీర్ణకారి,
- ఆవనూనె, వాము, ఇంగువ, ఉసిరకాయ, కొత్తిమీర, గాజరగడ్డలు, దాల్చినచెక్క, మిరియాలు, ముల్లంగి, తేయాకు జీర్ణకారులు.
- వెల్లుల్లి ఇతర పదార్ధములతో వాడిన జీర్ణకారి
- వాకుడుకాయ పండుది జీర్ణకారి.
- లవంగము ఆజీర్తిని పోగొట్టును.
- చిట్టుడుకునీరు (అన్నము ఉడుకుతుండగా తీయు గంజి) జఠరదీప్తి, రుచి, విరోచనకారి, క్రిమినాశిని, కళ్ళకు మంచిది. (దీనికి విరుగుడు పుదిన ఆకు, గుల్‌కంద)
- శనగపులుసు నీరు జీర్ణకారి (శనగ చెట్లమీద తెల్లని సన్నని బట్ట మంచువేళలో వేసిన బట్ట మంచుకు తడియును)
- శొంఠి కొద్దిగ కాల్చినముక్క రాత్రి భోజనానంతరము తీసుకొనిన జీర్ణకారి.
- 6 తు॥ పంచదార పాకంపట్టి, పిప్పళ్ళ చూర్ణము 1 తులం కలిపి పూటకు 1/2 తులము పుచ్చుకొనిన వాతము అణచును. జీర్ణముచేయును. ధాతుబలము.
- శొంఠి నిమ్మపండ్ల రసములో 3 రోజులు నానబెట్టి ఎండించిన చూర్ణము తులము, 6తు॥ పంచదార పాకంలో కలిపి పూటకు 1/2తు॥ పుచ్చుకొనిన అన్నము జీర్ణము, వాతనొప్పులు తగ్గును.

- 6తు॥ పంచదార పాకంపట్టి, అందులో 3తు॥ అల్లము మెత్తగా నూరి కలిపి పూటకు **1/2తు॥** సేవించిన వాతము, నొప్పులు, పరాకుగుణము పోగొట్టును.
- గవ్వపలుకు సాంబ్రాణి 1/2తు॥ చూర్ణముచేసి, 5తు॥ పంచదారపాకంలో కలిపి పూటకు 1/2తు॥ పుచ్చుకొనిన జీర్ణము, బలం. (పులుపుగా ఉండాలన్న నిమ్మపండ్లరసం కలుపుకొనవలెను.)
- కిసిమిస లేక ద్రాక్షపండ్లు, పంచదార-తేనె సమభాగములుగ కలిపి పుచ్చుకొనిన సమస్త అజీర్ణములు పోవును.

## జీర్ణ శక్తినిచ్చునవి

- అంతరతామర ఆకురసము, కషాయము పొట్టకు బలమిచ్చును.
- అక్రోటు పొట్టకు బలమిచ్చి, జలుబును హరించి, సత్తువనిచ్చి, జీర్ణశక్తి పెంచును.
- అనాసపువ్వు కాషాయము పొట్టకు బలమిచ్చి జీర్ణముగావించును.
- అల్‌బఖరా పరగడుపున పుచ్చుకొనిన జీర్ణశక్తినిచ్చును.
- ఆవాలు అజీర్తిని పోగొట్టి, క్రిములను చంపి, చెడునీరును లాగి జీర్ణశక్తినిచ్చును.
- ఉప్పుద్రావకము లవంగాలు మొ॥ పొట్టకు బలముచేసెడు మందు. దినుసులతో చేసెడు తేలిక కషాయము ఇచ్చిన పొట్టకు బలము. ఆకలి పుట్టించును.
- ఉసిరికాయ పండుది, ముదిరినది ఎండబెట్టిన వరుగు పొట్టకుబలం జీర్ణశక్తినిచ్చును.
- యాలకులు పొట్టకు బలము. కడుపులోని వాతము హరించి ఆహారము జీర్ణింపచేయును.



- వాముురసము కడుపులోని వికారం, పులిత్రేపులు నివారించి, జీర్ణశక్తి పెంచును.
- కచోరములు పొట్టకు బలము. వాతము వెడలించి, జీర్ణశక్తిని పెంచును.
- కరివేపాకు వేరుచెక్క, మానుచెక్క కషాయము దీపనకారులు, వాతము పోగొట్టును.
- కొళంబు వేరు లోపలికిచ్చిన బలము. వికృతినణచును. జీర్ణశక్తిపెంచును.
- గుగ్గిలము చూర్ణము వేడినీటితో పుచ్చుకొనిన కడుపులోని చెడురక్తము శుభ్రపరచి, జీర్ణము కలిగించును.

## జ్ఞాపకశక్తిని కలిగించునవి

- ఉసిరిక వరుగు చూర్ణం నువ్వులతో సమభాగములుగ కలిపి పూటకు 1/4 తు॥ నెయ్యి, తేనె కలుపుకొని రోజుకు రెండుపూటలు తినిన బుద్ధి వికసిస్తుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. **వృద్ధాప్యంలోకూడ** బలవంతులుగా నుందురు.
- తిప్పతీగ రసం ఔన్సు, వసపొడి 2గ్రా॥, వాయువిడంగాలు 2గ్రా॥, సరస్వతి ఆకు చూర్ణం 10గ్రా॥ తేనెతో కలిపి తినిన జ్ఞాపకశక్తి పెరుగును.
- తేనె 1.5ఔన్సు, మీగడ 1ఔన్సు కలిపి ప్రతిరోజూ రెండు పూటలు సేవించిన జ్ఞాపకం పెరుగును. కండపుష్టి, ఎముకపుష్టి కలుగును.
- సరస్వతి ఆకు చూర్ణము గ్లాసునీటిలో 1/4తు॥ వేసి, అర్ధభాగం చేసి చక్కెర కలిపి త్రాగిన మంచి జ్ఞాపకశక్తి కలుగును.
- ప్రతినిత్యం రెండు కోడిగ్రుడ్ల పచ్చసొనతో 1/2 శేరు పాలు కలిపి త్రాగిన మెదడునకు బలం చేకూరుతుంది. గాని గుండెలకు నష్టం.
- బాదంపప్పు జ్ఞాపకశక్తి పెంచే గుణం కలది.
- పటికబెల్లంపొడి 2 చెంచాలు, మిరియాలపొడి 1 చెంచా, ఒకకప్పు

వెచ్చని పాలలో కలిపి త్రాగిన జ్ఞాపకశక్తి పెంచును.

- మెంతికూర తరచు తినుచుండిన జ్ఞాపకశక్తి పెరుగును.
- తాజా మునగాకురసాన్ని టేబుల్‌స్పూన్ తేనెతో కలుపుకొని ప్రతిరోజు నిద్రపోయేముందు తీసుకొనిన రేచీకటి తగ్గును. మతిమరుపు తగ్గి, జ్ఞాపకశక్తి పెరుగును.

## జ్వరమును పోగొట్టునవి

- ఉత్తరేణి ఆకులు, గుంటకలగర, నేలవేము సమభాగములగ మొత్తం 9తు॥, 3 మిరియాలు వేసి మెత్తగా నూరి, కందిగింజంత మాత్రలుచేసి వేడినీళ్ళతో రెండుపూటలు తీసుకోవాలి.
- గుంటకలగర ఆకులు, మిరియాలు 2 కలిపి నూరి రెండుపూటలు తినాలి.
- జీలకర్ర కషాయము 1/2 ఔన్సు త్రాగుచుండిన జ్వరము తగ్గును.
- తిప్పతీగ కషాయం ఔన్సు రెండుపూటలు తీసుకొనిన తగ్గును.
- తమలపాకులు వెచ్చచేసి తీసిన రసము జ్వరము, దగ్గు, శ్లేష్మము పోగొట్టును.
- తులసి ఆకుల రసం, మిరియం నూరి తేనెతో కలిపి ఇచ్చిన చలిజ్వరం, దగ్గు నిమ్మళించును.
- చిల్లగింజలు నేతిలోముంచి పెనముపై వేసి పొడిచేసి 2 గ్రా॥లు తేనెతో యిచ్చిన 9 రోజులలో మలేరియా తగ్గును.
- బాదంపప్పు మంచిది పొట్టుతీసి తినిన విడిచివిడిచి వచ్చు జ్వరము పోగొట్టును.
- తిప్పతీగ, శొంఠి, పిప్పళ్ళు, చేదు పొట్ల, తుంగముస్తలు కషాయముకాచి పుచ్చుకోవాలి.
- తిప్పతీగ కషాయము పావులోసగం, పిప్పళ్ళచూర్ణం 4గ్రా॥లు తగినంత



తేనె కలిపి రెండుపూటలు సేవిస్తే చలిజ్వరం తగ్గును.

- పారిజాతపు ఆకులు 10, మిరియాలు 4 దంచి, కషాయముగాచి నాల్గు మోతాదులుగా త్రాగిన జ్వరము తగ్గును.
- సోపు తేనెతో కలుపుకొని తినిన జ్వరము తగ్గును.
- సోపు చూర్ణము 1 గ్రాం ఎత్తు దానికి సమంగా పటిక పంచదార కలిపి వేసవిలో ఉదయం పుచ్చుకుంటే ఆ సంవత్సరం ఏ వ్యాధి రాదు.
- శొంఠి, ధనియాలు వేయించి పాలలో కలిపి ఇచ్చిన జ్వరమునందు అరుచి, జ్వరము తగ్గును.
- ఇనుపగరిటను కాల్చి మజ్జిగలో ముంచి వాటిని జ్వరమునందు వాడిన హితముగానుండును.
- మంగచెట్టు వేరు, మానుచెక్క చూర్ణము జ్వరహరము.
- మారేడు వేరు జ్వరములు, జ్వరాతిసారములు రోగములమీద పని చేయును.
- ముయ్యాకు పొన్న సమూలకషాయం జ్వరము హరించును.
- అందుగచెట్టు చెక్క కషాయము, చూర్ణము జ్వరహరము.
- అన్నభేది శుద్ధిచేసినది జ్వరము హరించును.
- అల్లపుగడ్డి తేలిక కషాయము జ్వరము హరించును.
- అవిసెచెట్టు ఆకురసం ముక్కులోపిండిన జ్వరము, ఉద్రేకము తగ్గును.
- ఉసిరికచెట్టు చెక్క, ఆకురసం, కషాయం జ్వరమును హరించును.
- అజామోద విత్తులు అమ్ల జ్వరహరము.

కస్తూరి అజీర్తిని పోగొట్టును.
సన్నావాలు కాళ్ళుచేతులు పడిపోవు జ్వరమును,
కలగానుగచెట్టు నిస్త్రాణచేయు జ్వరమును,

పెరుగుతోటకూర అప్పుడప్పుడు వచ్చు జ్వరమును,
వెల్లుల్లి దేహమును పచ్చబడజేయు జ్వరమును,
చింతపండు, సురేకారము జ్వరతీవ్రమునణచును.

## తత్త్వము మార్చునవి

- పుణుగు 5గ్రా॥, గోరోజనము 10గ్రా॥, గుగ్గిలము 20 గ్రా॥ కలిపిన చూర్ణము 4గ్రా॥లు తేనెతో పుచ్చుకొనిన ఉత్సాహము, కామోద్రేకము.
- ఆకాశగరుడు దుంప చూర్ణము తత్త్వమును మంచికి మార్చును.
- ఉలిమిడిచెట్టు మానుచెక్క కషాయం శరీరతత్త్వమును మార్చును.
- ఊడుగపండు చలవ. దీని చెక్క, వేరు చూర్ణము తాత్త్వాన్ని మార్చును.
- కతీర (బాదం జిగురు అంటారు. తెల్లగా, పలుచుగా, వాసన కొద్ది చేదు. నీళ్ళలో కరుగును) ఇది తత్త్వాన్ని మార్చును. సౌమ్యపరచును.
- గంగరావి చెట్టు కషాయం లోపలికిచ్చిన తత్త్వము మరును.
- గోరింటచెట్టు మానుచెక్క కషాయము, రసము శరీరతత్త్వాన్ని మార్చును.
- చిన్నదూలగొండి వేరురసము, కషాయము సుఖవ్యాధులు గలవారి తత్త్వాన్ని మార్చును.
- చిన్నిముత్తువ పులగము (ఆడవులలో ఉంటుంది. పాలచెట్టువలె ఉండును. ఆకులు కోల, సువాసన) దీని ఆకుల తేలిక కషాయం తత్త్వాన్ని మార్చును.
- చీనాపంచదార 20రోజులు రోజుకు 6తు॥ తినిన తత్త్వం మార్చును. (ఉదయం తినరాదు)
- నిద్రగన్నిక చూర్ణము తత్త్వాన్ని మార్చును.
- నల్లఉప్పి (ముండ్లపొద 2 గజాల ఎత్తుంటుంది) దీని కషాయము తత్త్వాన్ని మార్చును).
- నల్లేరు (కణుపులు తీసివేసి) కాడల చూర్ణము తత్త్వాన్ని మార్చును



పంచదారతోగాని, తేనెతోగాని 10గ్రా॥ తీసుకోవాలి.

- నీలిఆకు కషాయము 1 ఔన్సు విషముల హరించి తత్త్వాన్ని మంచికి మార్చును.
- నీరుల్లిపాయ తత్త్వాన్ని మంచికి మార్చును. (పులుసులో, ఉప్పునీళ్ళలో కడిగి వాడిన దోషముండదు)
- పురుగుడు (తెల్ల, నల్ల) ఆకురసము, వేరుచెక్క వయస్సును నిలిపి తత్త్వాన్ని మార్చును. (నల్లపురుగుడు మంచిది, మేహశాంతి, దుష్టపదార్థము వెడలించును.)
- పెద్దపావిలికూర శరీరతత్త్వాన్ని మార్చును.
- పొత్తిదుంప (నాగేటిగడ్డ) చూర్ణము పూటకు 2గ్రా॥లు బలము, శరీర తత్త్వాన్ని మార్చును. (మోతాదు ఎక్కువ ఇచ్చిన విషము, విరుగుడు శాంతి).
- బూడిదగుమ్మడి హల్వ, మురబ్బా, కూర తత్త్వాన్ని మార్చును.
- భూశవేరదుంప కషాయము, లేహ్యము శరీరతత్త్వాన్ని మార్చును.
- మదనానప (బొప్పాయి) మనిషి శరీరతత్త్వాన్ని మంచికి మార్చును.
- రావి విత్తులు ఎండించి చూర్ణించి చేసిన లేహ్యముగాని తినిన శరీరతత్త్వం మారుతుంది.
- వృద్ధదారు వేరు చూర్ణం పాలతో ఇచ్చిన తత్త్వాన్ని మంచికి మార్చును.

## తత్త్వమును మృదువు పరచునవి

- అంజూరపండు (సీమమేడిపండు) పూటకు ఒకటి చొ॥న తినిన మృదువుపరుసు.
- అంతరతామర ఆకురసము, కషాయము సౌమ్యపరచును.
- ఉసిరికాయలు పండినవి, ఎండినవి, రసము తత్త్వమును మృదువు పరచును.
- కచోరము మృదువుపరచును.

- కలబంద రసము (పాలు-నీళ్ళు గలిపి) మృదువుగ విరోచనము చేయుము.
- కిసిమిస పండు మృదువుపరచును.
- తెల్లగుగ్గిలము తత్త్వమును మృదువుపరచును.
- గుల్కంద్ (గులాబీలలో పంచదారతో చేయునది) మృదువుపరచును.
- తెల్లగురివింద వేరు ఎండినది తత్త్వమును మార్చును.
- నేలగుమ్మడి తత్త్వాన్ని మృదువుపరచును.
- నువ్వులు బలము, దేహపుష్టి, రక్తవృద్ధి, వీర్యపుష్టి-తత్వమును మృదువుపరచును.
- మెంతికూర, మెంతులు మృదువుపరచును.
- పుదిన సమూల కషాయము సౌమ్యస్థితిని శుభ్రముగా నుంచును.
- పెద్దపల్లేరు చూర్ణం, రసము, కషాయం మృదువుపరచును.
- మందార పుష్పముతో చేసిన తేలిక కషాయము హృదయమునకు బలము, మృదువు.
- మిరియాలు కషాయము, చూర్ణము శరీరములోని నీటిని ఆర్చును. రక్తము శుభ్రపరచును. జీర్ణము.
- ముల్లంగి విత్తులు మృదువుపరచును.
- ముళ్ళతోటకూర ఆకులు, కాడ, కూర తత్త్వమును మృదువుపరచును.
- శివనాబ ఆకులు తత్త్వమును మృదువుపరచును.

## తలనొప్పి

- తురకవేపాకు (వెచ్చచేసి నూరినది) తలకుకట్టిన తగ్గును.
- తినేఉప్పు 2తు॥, పటికబెల్లము 5గ్రా॥ కలిపి పూటకు మోతాదు చొ॥న రెండు పూటలు తీసుకొనుచుండిన తలనొప్పి తగ్గును.



- నీరుల్లి వస్త్రములోవేసి నలగగొట్టి 4,5 చుక్కల ఉల్లిరసము ముక్కులో పిండిన తలనొప్పి పోతుంది.
- నీరుల్లి రసము అరికాళ్ళకు రాసిన తగ్గును.
- పాలకోవ 5తు॥, బెల్లం 5తు॥ కలిపి నూరి రోజు ఉదయం 1తులం పుచ్చుకొనిన చాలాకాలమునుండి బాధిస్తున్న పార్శ్వపు నొప్పి తగ్గును.
- పనసచెట్టు వేరుతొక్క కషాయముకాచి దానిని 5-6 బొట్లు ముక్కులో వేస్తుంటే భయంకరమైన తలపోటైనా తగ్గుతుంది.
- మాడుపోటునకు ఉదయం వచ్చిన ఆముదం ఆరకు నూరి మాడునకు కట్టాలి, సాయంత్రము వచ్చిన వాముటాకును నూరి కట్టాలి. ఎల్లపుడూ మాడుపోటున్న సోయంతాకు నూరి కట్టాలి.
- ముక్కుతిమ్మిడి (నకచికిని) తీగ గింజల చూర్ణము లేక ఆకు చూర్ణము నశ్యముగా చేసి పీల్చిన పడిశము, తలనొప్పి, పీనసవ్యాధి తగ్గును.
- మునగజిగురును పాలలో కలిపి కణతలకు పట్టించిన తలనొప్పి త్వరగా తగ్గును.
- మినపరొట్టెను శిరస్సుపైపెట్టి, కట్టుకట్టిన తర్వాత ఝామునుంచి తీయాలి.
- యాలుకలు, గసగసాలు, సోపు తులం చొ॥న తీసుకొని నలుగకొట్టి గిద్దనేతిలో కాచి, పిదప ప్రతిరోజు తలకు మర్దనచేయాలి.
- యూకలిప్టస్ ఆయిలు కణతలకు రాసిన తలనొప్పి, శిరోభారము తగ్గును.
- వరి పిండి తులం, మిరియాలపొడి, గుంటకలగర ఆకుపసరు కలిపి పట్టువేయాలి. (ఉదయం పరగపున గ్లాసు వేడినీరు త్రాగాలి)
- పులిచెంచలి ఆకును వేడినీటితో నూరి, రసముతీసి, అందులో నీరుల్లిపాయ రసం కలిపి తలకురాసిన పైత్యపుతలనొప్పి తగ్గును.
- మునగాకు రసంలో మిరియాలపొడివేసి కణతలకు రాస్తే తలనొప్పి తగ్గుతుంది.

## తామర

- అంతర తామర కాల్చిన బూడిదను నీళ్ళలోకలిపి పూయాలి.
- ఇరుగుడి చేవనుండి తీసిన తైలము రాసిన తామర హరించును.
- కసిందచెట్టు విత్తుల చూర్ణము తేనెతో తినిన అతిమూత్రం కట్టును. దీని ఆకుతిని పైన పూతపూసిన తామర తగ్గును.
- కాకిచంపు విత్తులు మెత్తగానూరి మజ్జిగలోగాని, నూనెలోగాని, లేక వెచ్చని ఆముదములో కలపి రాసిన తామర పోవును.
- గంగరావి ఆకు, కాయపాలు రాస్తే తామరపోవును.
- గాడిదగరపాకు పచ్చిది నూరి, ఆముదము కలిపి పూసిన తామర తగ్గిపోతుంది.
- చనుపాల విత్తులు నీళ్ళతోనూరి రాసిన తామర తగ్గును.
- తగిరస (తంటెపు చెట్టు) వేరు నిమ్మకాయ రసంతో నూరి పూసిన తామర తగ్గును.
- చిక్కుడు ఆకులనుండి చిక్కని రసంతీసి మర్దనచేసిన తామర తగ్గిపోతుంది.
- తెల్లగన్నేరు వేరుచెక్క లేక ఆకు నూరి కట్టిన తామర మానును.
- తిరుగుడిచెముడు (వజ్రతుండ, త్రాడువలె చుట్టుకొనియుండును) దీని కాడలు నూరి పైనపూసిన పొక్కులు, తామర మొ॥ చర్మవ్యాధులు నివారించును.
- నిమ్మగడ్డి (కామాక్షిపూరి) ఆకును మజ్జిగతోనూరి పూసిన తామర తగ్గును.
- నిమ్మకాయరసంతో కృష్ణతులసి ఆకునూరి పూసిన తామర తగ్గును.
- నాగమల్లి చెట్టు వేరుగాని, ఆకుగాని నిమ్మకాయరసంలో నూరి రాస్తే తామరపోతుంది.
- నక్కేరు విత్తుల చూర్ణము నూనెలో కలిపి రాసిన తామర మానును.



- నేలతంగేడు సమూలము నీడన ఎండించిన చూర్ణం పెరుగుతోతినిన తామరపోవును.
- మోదుగ విత్తులు నీళ్ళతో నూరి, నిమ్మపండురసం కలిపి పూసిన తామర నిమ్మళించును.
- ముషిణి చెట్టు పండుగుంజుతో మర్దనచేసిన, పూసిన తామర తగ్గును.
- మూర్వాంద ఆకు నూరి సున్నంగాని, ఉప్పుగాని కలిపి పూసిన తామర పోవును.
- ముచుకుంద (లోలుగ, విస్తరాకుల చెట్టు) పుష్పముల రసం తామర పోగొట్టును.
- సీమమెట్టతామర ఆకు నలిపి, పుష్పములు నూరి ఉప్పుగాని, నిమ్మరసం గాని కలిపి రాసిన తామరపోవును.
- బొప్పాయి మానుపాలు 2-3సార్లు రాసిన తామర-గజ్జి మానును.
- అడవిమల్లి వేరు నీటితోనూరి, అందులో వసచూర్ణం, నిమ్మకాయ రసం కలిపి పట్టించిన గజ్జి, తామర, చిడుము మొ॥ చర్మరోగాలు హరించును.

## తెల్ల దబ్బ

- అంజీరపండు ఎండుది తెల్లదబ్బకు మేలు. శుభ్రపరచును.
- కుంకుమపువ్వు తెల్లదబ్బలోని రోగములను హరించును. నొప్పిని మాన్పును.
- ఖర్జూరపుకాయ వాతశరీరులకు, రొమ్ములు, తెల్లదబ్బకు మేలు.
- చీనాపంచదార తెల్లదబ్బకు మేలు.
- జటామాంసి, దాల్చినచెక్క తెల్లదబ్బకు మేలుచేయును.
- తెల్లగలిజేరు కషాయం తెల్లదబ్బలో పుండగు రోగము, మందాగ్ని హరించును.
- మొమ్మయి, శనగలు తెల్లదబ్బకు బలము నిచ్చును.

- యూకలిప్టస్‌నూనె గుడ్డపైనవేసి వాసన చూసిన పడిశభారం, ఊపిరి తిత్తులయందు వరుపును, దగ్గును పోగొట్టును.

## తేలు విషము

- అందుగచెట్టు ఆకును బీడీలా కాల్చి పొగపీల్చిన తేలువిషయం విరుగును.
- అడవిచెంబు కాయగింజను, పప్పుకనబడేలా అరగదీసి తేలుకుట్టిన చోట పెడితే అంటుకుపోయి విషం దిగినతర్వాత ఊడిపోతుంది.
- అకాశగరుడ దుంప గంధంపూసి, నిప్పుతో కాచిన విషము దిగును.
- ఇందుపగింజ అరగదీసి తేలు కుట్టినచోట పెట్టిన విషయం దిగును.
- ఇంగువను పొడిచేసి నీటిలోకలిపి తేలు కుట్టినచోట ఉంచాలి.
- గచ్చుకాయ పప్పును నీటిలో అరగదీసి తేలు కుట్టినచోట రాయాలి. (ఇసుకతో కాపడంపెట్టాలి)
- గొలుంద్రినా విషహరిణి. (హోమియోమందు) గాయపాకు రసము తేలు విషం హరించును.
- గాడిదగరపాకు వేరు నమిలిన తేలు విషం దిగును. (ఆకు నూరి కట్టిన పోతుంది.
- గురుగుచెట్టు (తేలుమణి) ఆకును ఆముదములోవేసి, కాచి దానిని తేలు కుట్టినచోట పూసి రుద్దిన పోతుంది.
- చంచలి ఆకురసం కుట్టినచోట పెట్టి మర్ధించిన విషం దిగును.
- చచ్చినతేలును నిప్పులపైవేసి పొగపెట్టిన ఆ ఇంటిలో తేళ్ళుండవు.
- చిన్నగొలిమిడి ఆకు నూరి కట్టిన విషం విరుగును.
- జిల్లేడుపాలను తేలు కుట్టినచోట రాసిన విషం దిగుతుంది.
- తిప్పతీగ రసం, కాడ నమలుటవల్ల తేలు విషం దిగును.



- ఒంటిగర్భ చిన్నవుల్లిపాయ కోసి గాయం మీద అతికించిన తగ్గును.
- తెల్లఈశ్వరి వేరు రసం, గంధం విషహరిణి.
- నేరేడు ఆకులు నూరి తేలు కుట్టినచోట కట్టుకట్టిన వెంటనే తగ్గును
- ఏరుల్లి రసం కుట్టినచోట మర్దనచేసిన విషం హరించును.
- నిప్పుపుల్ల చివరగల మందును చిన్నవుల్లి రసంతోకలిపి కుట్టినచోట పెట్టాలి.
- పసుపుగుండ కాల్చిన పొగపట్టించిన తేలువిషం హరించును.
- పొటాషియం పర్మాంగనేటు తేలు కుట్టినచోట ఉంచిన నివారించును.
- పత్తిఆకు, ఆవాలు కలిపినూరి ఆ మిశ్రమాన్ని పూసిన తేలు విషం దిగును.
- పెన్నేరుచెట్టు గింజలు 1,2 గ్రా॥తీసుకొని నీళ్ళతోనూరి సేవిస్తే తేలు విషం హరించును.
- బలురక్కసి వేరు నూరి గంధము పట్టించిన విషం హరించును.
- మారేడు వేరు మిరియాలతోనూరి మ్రింగిన తేలువిషం విరుగును. (కొంత తేలు కుట్టినచోటరాయాలి)
- మూర్కొండ ఆకులనునూరి కుట్టినచోట కట్టుకట్టిన తగ్గును.
- వెంపల్లిచెట్టు వేరు పౌర్ణమినాడు తీసి తేలుకుట్టినచోట దిగదుడిచి క్రిందపడేసిన తేలు విషం దిగును.
- వస అరగదీసి కుట్టినచోట రాస్తే విషం వెంటనే దిగుతుంది.
- మారేడు ఆకు 2తు॥ నూరి, 1-2 మిరియాలతో కలిపి కొంచెం నీటితో నూరి గంటకొక మోతాదు చొ॥న త్రాగించిన విషం తగ్గును.
- పెద్దదూలగొండి విత్తును కొద్దినీళ్ళలో అరగదీసి తేలు కుట్టినచోట అంటించిన పీల్చివేయును.

## తెల్లకుసుమ

- యాలుకలు, పాలసుగంధి, మేడిచెక్క చూర్ణము సమభాగములగ చూర్ణించి పూటకు 1గ్రాము చీనాపంచదారతో కలిపి తినాలి, (21రోజులు తినాలి. పథ్యము తేలిక ఆహారం, చీనాపంచదారకు బదులు పటికబెల్లము, ఆవుపాలకు బదులు ఎండుద్రాక్ష వాడవచ్చు)
- అరెచెట్టు పువ్వుల చూర్ణము, యాలుకల చూర్ణము సమంగా వీటికి రెట్టింపు చీనా పంచదార కలిపి 1/4తులం చొ॥న రెండుపూటలా సేవించాలి.
- నల్లకలువ దుంప, మంచిగంధపు చూర్ణం, నాగకేసరముల చూర్ణం మూడు కలిపి 1/4తు॥ రెండుపూటలా సేవించాలి.
- నాగకేసరముల చూర్ణం, మేడికాయ చూర్ణం సమభాగాలుగ కలిపి పూటకు 1/4తు॥ రెండుపూటలా వాడాలి.
- నాగకేసరములు తులం అతిమధురం తులం రెండు చూర్ణాలు విడివిడిగా నూరి వస్త్రకాయం పట్టి బాగాకలపాలి. పూటకు 4గ్రా॥లు ఆవుపాలతో సేవించాలి.
- పాలసుగంధి, అతిమధురం సమభాగాలుగ చూర్ణంచేసి కలిపినది పూటకు 1/4తులం ఆవుపాలతో కలిపి తీసుకోవాలి.
- తెల్లకలువ దుంప చూర్ణము, మేడిచెక్క చూర్ణము సమముగ పూటకు 1/4తు॥ చీనాపంచదారతో కలిపి రెండుపూటలా వాడాలి.
- బూరుగచెట్టు పువ్వు, మంచి గంధం, వట్టివేళ్ళ చూర్ణము సమభాగాలుగ కలిపి పూటకు 1/4 తులం రెండుపూటలా వాడాలి.
- బూరుగచెట్టు జిగురు, తిప్పసత్తు సమపాళ్ళుగా కలిపి 2 గ్రాముల చీనాపంచదారతో తీసుకొనాలి.
- బ్రహ్మమేడిచెట్టు లేతకాయలు తులం, అతిమధురం తులం కలిపి నూరిన చూర్ణం 4 గ్రాములు రెండుపూటలా వాడాలి.



- నాగకేసరముల చూర్ణము, మర్రిఊడలు దోరగా వేయించిన చూర్ణం సమభాగాలుగ కలిపి ఆవుపాలతో రెండుపూటలా తీసుకోవాలి.
- మేడిచెట్టు చెక్క చూర్ణము, లేతమామిడి చెక్క చూర్ణము, విష్ణుమధుకము మూడు సమపాళ్ళు కలిపిన పొడి 2 గ్రా॥ చీనాపంచదార కలుపుకొని తినాలి.
- మేడికాయల చూర్ణము, తిప్పసత్తు సమంగా కలిపినపొడిని 4గ్రా॥ పటికపంచదారతో తినాలి.
- మర్రిఊడలు, మంచిగంధం, యష్టిమధుకము మూడింటి చూర్ణము సమభాగాలుగ కలిపి 2 గ్రా॥ పటికపంచదారతో తినాలి.
- మర్రిపాలు ల్యూకోరియా వ్యాధికి ఎంతో లాభకారి.

## దంతములు

- అక్కలకర్ర కషాయము పుక్కిలించిన దంతరోగములు తగ్గును.
- అరటిపండు తొక్కలు నోటిలోవేసుకొని నమిలిన పంటినొప్పులు తగ్గును.
- ఆరంజి తొక్కలు నోట్లోవేసుకొని నమలుటవలన పండ్లజబ్బులు పోవును
- ఎర్ర ఆవాల చూర్ణములో ఉప్పుకలిపి తోముకొనిన దంతజబ్బులు హరించును.
- కొత్తిమేర ఆకు నమలిన నోటిలో పుండ్లుపోవును.
- కరక్కాయల బెరడు చూర్ణము 10గ్రా॥ పోకచెక్క చూర్ణము 5 గ్రా॥ పటికపొడి 5 గ్రా॥ ముద్దకర్పూరం 3గ్రా ॥ కలిపి పండ్లపొడిగా వాడవచ్చు.
- కానుగచెట్టు పుడకతో పండ్లుతోమిన దంత, నోటిపూత పోవును.
- కర్పూరతైలము రుద్దిన పండ్లు గట్టిపడును.
- కవిరి (కాచు, చంద్రచెక్క చిక్కని కషాయము) దీని చూర్ణము పండ్లకు రుద్దిన పళ్ళవెంటవచ్చు రక్తము కట్టును. (అధికముగా వాడిన జబ్బుచేస్తుంది.)

- గజనిమ్మకాయ రసం నోటిని శుభ్రపరుస్తుంది.
- జువ్విచెట్టు పచ్చిఆకు, పచ్చిపుడకతో దంతధావనల్ల పళ్ళు గట్టిపడును.
- కొబ్బరిచిప్ప కాల్చిన బొగ్గును నూరి ఉప్పు, మెంథాల్ కలిపి పళ్ళు తోమిన దంతాలు బాగుండును.
- తుంబురుల విత్తుల చూర్ణముతో పండ్లుతోమిన సలుపుపోటు, వాపు తగ్గును.
- తెల్ల తుమ్మచెక్క, మద్దిచెక్క, శొంఠి వీని కషాయము 4-5 దినాలు పుక్కిలించిన కదలిన దంతములు గట్టిపడును.
- తెల్లగా కాల్చిన ఊక 1వంతు, హారతి కర్పూరం 1/8 వంతు మెత్తగానూరి దానితో రోజూ పళ్ళుతోమిన దంతరోగాలు తగ్గును.
- నేరేడు ఆకుల రసమును పుక్కిలించిన ఉబ్బిమెత్తపడిన చిగుళ్ళు గట్టిపడును.
- నీరుల్లి మెత్తగానూరి దానితో దంతధావన చేసిన చిగుళ్ళరక్తము, చీము, తగ్గును.
- నిమ్మతొక్కల పొడితో దంతధావనవల్ల దంతములు తెల్లపడును.
- నిమ్మరసంతో బాగాపుక్కిలించిన పండ్లు శుభ్రముగా నుండును.
- పటిక నీళ్ళతో పుక్కిలిపట్టిన దంతవాపు, చిగుళ్ళు వాపు, కదలుట తగ్గును.
- పక్కిచెట్టు పుల్లతో దంతధావన చేసిన దంతవాతము పోవును.
- పసుపుకొమ్ములను నిప్పులపైకాల్చి చూర్ణించి పళ్ళుతోమిన దంత వ్యాధులు తగ్గును.
- ఆడ్డసరపు ఆకుల కషాయం రోజులో కొన్నిసార్లు పుక్కిలిపట్టిన పళ్ళతీపులు, దంతరోగాలు హరించును.
- పళ్ళవెంట రక్తంపడుతుంటే ఆవాలు, జీలకర్ర, ఉప్పు కలిపి నూరి రోజూ పళ్ళుతోమాలి.



- పొగడపూలు నమలుట వల్ల పళ్ళుగట్టిపడును.
- పుల్లబచ్చలి సమూల రసం పుక్కిలించిన లేక ఆకు నమిలి ఊసిన పళ్ళు గట్టిపడును. నొప్పులు మానును.
- పొగడు మానుచెక్క కషాయము లేక పచ్చికాయ కషాయము పుక్కిలించిన చిగుళ్ళ, దంతముల రోగాలు పోయి గట్టిపడును.
- దానిమ్మకాయ బెరడు కషాయం పుక్కిలిపట్టిన వాపు తగ్గును.
- పొగడపండు దంతదార్ఢ్యము నిచ్చును.
- మర్రిఊడలతో దంతధావనమువల్ల దంతరోగములు పోవును.
- మాచికాయ పళ్ళవెంట వచ్చే రక్తము కట్టించును. దీని చూర్ణము తేనెతో కలిపి లోపలికిచ్చిన చర్మరోగములు తగ్గును. నోటిపూత, కొండనాలుక పోగొట్టును.
- మామిడిచిగుళ్ళ వేడికషాయం పుక్కిలించిన పళ్ళనొప్పులు తగ్గును.
- మూర్వొండచెట్టు వేరుతో దంతధావనము రోగములను మాన్పును.
- వెంపలిచెట్టు వేరుతో దంతధావన వల్ల దంతవ్యాధులు హరించును.
- వాకుడు గింజల పొగబట్టిన పంటినొప్పి హరించును.
- సంద్రచెట్టు పుల్లతో పండ్లుతోమిన దంతరోగాలు పోవును.
- సన్నజాజి, గోరింటాకులు కలిపి నమలుటవల్ల దంతరోగాలు నశించి, శుభ్రపడును.
- కరక్కాయ చూర్ణముతో పళ్ళుతోమిన శుభ్రము, కాంతి మృదువుగా నుండును.
- జమ్మిచెక్క దంతరోగములను పోగొట్టును. రసము (ఆకు) జీడిగింజ దంతరోగములకు పట్టించిన మానును.
- తమలపాకు దంతవాతమును పోగొట్టును

- తిలకపుచెట్టు దంతవ్యాధులు హరించును.
- దిరిసెనచెట్టు ఎండించిన చెక్క చూర్ణముతో పండ్లుతోముకొనిన వాపు, రక్తము, చీము, పిప్పిపన్ను మొ॥ దంతరోగాలు పోవును.
- నల్ల ఉమ్మెత్త విత్తులను నూరి పిప్పిపంటిలో పెట్టిన బాధహరించును
- తెల్లపురుగుడు పచ్చిపుల్లతో దంతధావన 40దినాలు చేసిన ఇంద్రియనష్టం కట్టును.
- హారతి కర్పూరము పిప్పిపన్ను నొప్పికి పంటిరంధ్రములో పెట్టిన నొప్పి హరించును.

## దగ్గు -కోరింత

- అటుకమామిడి వేరు చూర్ణం దగ్గును హరించును. (పొగ త్రాగరాదు.)
- కచోర చూర్ణము తేనెతో పుచ్చుకొనిన దగ్గు హరించును.
- కడిమిచెట్టు కాయలను ఉప్పు, వాముతో వేయించి చూర్ణించి తీసుకోవాలి.
- కోరింతపొద పచ్చికొమ్మను 20 సెం.మీ. తీసుకొని ఒకచివర నోటిలో పెట్టుకొని ఊదితే వచ్చే రసం పిల్లలకు పట్టించిన కోరింత దగ్గు పోతుంది.
- తుమ్మజిగురు బుగ్గనపెట్టుకొని తద్వారావచ్చే రసాన్ని మ్రింగిన ఏ మందుకు తగ్గని మొండిదగ్గులు తగ్గును.
- తమలపాకుల రసంలో తేనెకలిపి ఇచ్చిన దగ్గు, శ్లేష్మము తగ్గును.
- ములుగోరింట మొక్కను సమూలంగా భస్మంచేసి, ఆ భస్మాన్ని సేవించిన ఉబ్బు రోగాలు, కోరింత దగ్గు తగ్గును.
- యూకలిప్టస్ తైలము సన్నని వస్త్రంపైగాని, దూదిపైగాని వేసి వాసనచూస్తే పడిశం, ఊపిరితిత్తులవాపు, దగ్గు తగ్గుతుంది.
- వెదురు వేరు కషాయం త్రాగిన దగ్గు పోతుంది.



- కానుగ పెచ్చుల చూర్ణము 1గ్రాము చొ॥న తేనె అనుపానంగా సేవించిన కోరింత దగ్గు పోవును.
- ఇంగువ బిడ్డల కోరింత దగ్గును పోగొట్టును.
- కస్తూరిని నల్లమందుతో కలిపి ఇచ్చిన ఉక్కిసదగ్గు హరించును.
- కర్పూర తైలము రాత్రివేళ వెచ్చచేసి రొమ్ముకు పూసిన శమించును.
- కానుగచెట్టు కాయలు మెడలో కట్టినను, తినిపించినను, కాయ పెచ్చులచూర్ణము తినినను ఉక్కిసదగ్గు నిమ్మళించును.
- వెల్లుల్లి దండ మెడలో కట్టినను, రసము వేడినీటితో త్రాగించిన ఉబ్బసదగ్గు హరించును.
- మూర్కొండ ఆకురసము 30 చుక్కలు ఇచ్చిన దగ్గు పోవును.
- కృష్ణతులసి ఆకుల రసంలో తేనెకలిపి ఇచ్చిన బిడ్డల దగ్గు తగ్గును.
- సన్నావాలు చమురు రొమ్ముకుపూసిన ఒగర్పుగల దగ్గు హరించును.
- నేపాళ విత్తుల చమురు 1 వంతు, ఆలివ్‌నూనె 10వంతులు కలిపి రొమ్ముకు పూసిన అణగును.
- ములుగోరింటతీగ (కోరింతతీగ) ముదురు కాడలలోనుండి తీసిన సొనను చనుబాలలో కలిపి పట్టిన బిడ్డలకు వచ్చెడు కోరింత దగ్గును పోగొట్టును.
- ములుగోరింటతీగ నారనుదీసి పసుపువ్రాసి త్రాడువలె పేని, మొదటి వారము 7ముడులు, రెండవవారము 9 ముడులు, మూడవ వారము 11 ముడులు వేసి, ఆ తాడు బిడ్డల కంఠమునకు కట్టిన కోరింతదగ్గు పోవును.

## దద్దుర్లు

- అంకుడుచెట్టు (కొండజెముడు, తెడ్లపాల రెండేసి కాయలు చివర కలసి ఉండును, తెలుపు పువ్వు) దీని ఆకులు దద్దుర్లు పోగొట్టును. ఆకులు

1-2 మిరియాలతో కలిపి ఉదయం పరగడుపున నమిలి మ్రింగవలెను. వ్యాధి, బలమును బట్టి 10-40 దినాలు తినాలి.

- అశ్వమూత్రము రాసిన దద్దుర్లు అణచును.
- ఉసిరికాయల పండ్లరసం చిక్కగా కాచి పూసిన దద్దుర్లుపోవును.
- తెల్లఈశ్వరిచెట్టు ఆకురసము దద్దుర్లను పోగొట్టును.
- కొబ్బరిచిప్పలు కాల్చి తీసిన చమురు పూసిన దద్దుర్లుపోవును.
- గంగరావికాయ, పూలు పూయటవలన దద్దుర్లుపోవును.
- గోరింతాకు నూరి దద్దుర్లపై పట్టించిన తగ్గును.
- తుమ్మికూర ఆకుపసరు కషాయము దద్దుర్లు పోగొట్టును.
- నీరుడి విత్తులోని పప్పు నూరి ఆముదములోగాని, చల్లలోగాని కలిపి రాయలి.
- చాల్ముగరాయిలులో సగభాగం వాసలైను కలిపి రోజుకు 5-6 సార్లు రాయుచుండిన దద్దుర్లు, చర్మరోగాలు నివారణ.
- ఈ తైలము లోపలకు తీసుకొనిన 5చుక్కలనుండి పెంచుతూ పంచదార ఆవుపాలతో కలిపి భోజనానంతరం రోజుకు 2-3 పర్యాయాలు ఇవ్వాలి.

## దాహము

- అంజూరపండు ఎండుది తినిన దాహము నణచును.
- అడ్డసరపు ఆకుల కషాయము జ్వరములోని దాహము నణచును
- అనాసపండు రసము దాహము పోగొట్టును.
- అమ్రూద్ (జామ) పండు దాహము నణచును.
- అల్‌బఖరా దాహశాంతి చేయును.
- ఉసిరక వేళ్ళచెక్క కషాయము దాహము అపును.



- ఉసిరిక పండ్లరసములో తేనెగాని, పంచదారగాని కలిపి తీసుకున్న దాహము పోగొట్టును.
- యాలుకలు నోట్లో ఉంచుకొనిన దాహము నణచును.
- కన్నెకోమలి దుంప తినిన దాహము నణచును.
- కదంబ పండ్లు దాహము నణచును.
- కలిగొట్టు చెట్టునీడ దాహము నణచును.
- కలుగానుగ చెట్టు ఆకురసము దప్పిక తీర్చును.
- కురువేళ్ళ చూర్ణము దాహము నణచును. (ఇది నల్లగ, సువాసన కల్గియుండును)
- కూతురుబుడమ (నూగుదోస) సమూల రసం దాహమునణచును.
- కొబ్బరినీరు దాహము నణచును.
- ఖర్జూరకాయతో నేలతంగేడు చూర్ణము తినిన దాహము నణచును.
- చీనాపంచదార వాతమును పోగొట్టి, దాహము నణచును.
- చింతాకు ముదిరినది, ఎండబెట్టినది, అన్నిరకాల రోగాలకు పథ్యము. దాహము అణచును.
- పుచ్చపండు నీరు దాహము నణచును.
- తేనె, నిమ్మపండు, ద్రాక్షపండు, పానకము, లవంగాలు దాహము పోగొట్టును.
- పాలగుండ (ఇదియొక దుంపనుండి తయారుచేస్తారు.) దాహము పోగొట్టును.
- పాలపండు (వేపపండువలె తీపి, జిగట) దాహము నణచును.
- బూరుగబంక, ములుదోసకాయ ఆకు దాహము అపును.

## దురద - సర్పి

- ఆబువ్వచెట్టు వేరు చూర్ణము, కషాయము దురద, చర్మవ్యాధులు పోగొట్టును.
- ఇప్పనూనె పైనరాసిన దురద పోతుంది. (క్రిమివలన దురద ఏర్పడును)
- ఇరుగుడు తైలము (మామిడి, దొంతజెముడు, దేవదారు చెక్క రసమతో కాచిన తైలము) దురదను పోగొట్టును.
- నల్లఉమెత్త సమూల రసము శరీరానికి పూసిన చర్మవ్యాధులు పోవును.
- ఉచ్చింతకాయల రసము దురదను పోగొట్టును.
- ఏపిచెట్టు ఆకురసము దురదను పోగొట్టును.
- యాలకుల రసము దురదను పోగొట్టును.
- అవిశ ఆకురసము పైనపూసిన దురద తగ్గును.
- గానుగ ఆడిన ఆవపిండి నలుగుపెట్టిన దురదలు పోవును.
- హారతికర్పూరము దురదలు పోగొట్టును.
- కలబంద రసము దురదను పోగొట్టును.
- గుంటకలగర అకురసము దురదలను పోగొట్టును.
- తెల్లగురివిందచెట్టు వేరు, తీగ, ఆకురసము దురదను పోగొట్టును.
- గొర్రెమూత్రము దురదను పోగొట్టును.
- గన్నేరు ఆకు, వేరు నూరి నూనెలోకాచి పూసిన దురద పోవును.
- మర్రిచిగుళ్ళు మెత్తగానూరి పైన లేపనం చేసిన సర్పి, కురుపులు పోవును.
- మంచిగంధపు వేరు, చెక్క, బెరడు చూర్ణం రక్తాన్ని శుభ్రపరచి, దురద, పొక్కులు, సర్పి పోగొట్టును.
- కర్పూరశిలాజిత్ రాతి చూర్ణము దురదగల పుండ్లకు వేసిన అవి మానును.



## దోమలు - ఈగలు

- భూతులసి మొక్కలను ఇంటిచూరుకు వ్రేలాడగట్టిన ఇంటిలోకి దోమలు రావు. పరిసరములలోని క్రిములను హరిస్తుంది.
- మంచం క్రింద పెద్దపాత్రలో నీరుపోసి అందులో ఆవనూనె 4 చుక్కలు, కిరోసిన్ 2చుక్కలు వేసి రాత్రిళ్ళు పెట్టిన తెల్లవారి దోమలు అందులో చచ్చి ఉండును.
- బాగాఎండిన కమలా, చీనీపండ్ల పొట్టు రాత్రులందు నిప్పులపైవేసి పొగపెట్టిన దోమలురావు.
- వేపపూత బాగాఎండబెట్టి, పొడిచేసి దానిలో సాంబ్రాణికలిపి పొగ వేసిన ఇంట్లో దోమలు, ఈగలు రావు.
- జీడిగింజలు, జిల్లేడుకాయలు, తుంగముస్తెలు, తటకోవెలకాయలు, యక్షధణపం, తెల్లఆవాలు చూర్ణించి గృహములో ధూపమువేసిన విషజంతువులు పోవును.
- జిల్లేడు వేరుపట్టా, వంగవేరు వీనిని ఎర్రచిత్రమూలము రసంలో భావనచేసి, ఆవనూనె కలిపి దానిలో ఒత్తిని తడిపి రాత్రులందు దీపము వెలిగిస్తే నల్లులు నశించును.

## దుర్గంధము పోగొట్టునవి

- అగరు ధూపమువల్ల దుర్గంధము పోవును.
- అడవితులసి ఆకురసము దుర్గంధము పోగొట్టును.
- కచ్చూరము చితుకగొట్టి తలకురాసుకునే నూనెలో వేసిన సువాసన
- హారతి కర్పూరం సువాసన. దుర్గంధముండదు.
- జువ్వాది ధూపము భూతపిశాచములను పారద్రోలును. సువాసన.
- దవనము సువాసన. దీనిచూర్ణము నూనెలో కలిపి రాసుకున్న

స్నానముచేసిన ఆరోగ్యము, సువాసన.

- నాగకేసరములు దుర్గంధము పోగొట్టును.
- పచ్చాకు సువాసన. చూర్ణించి నలుగుపిండి స్నానముచేసిన సువాసన
- ప్రేంఖరాపుచెట్టు చెక్కరసం శరీర దుర్గంధాన్ని పోగొట్టును.
- బొగ్గుచూర్ణము మైల, కుళ్ళినమాంస దుర్గంధములను పోగొట్టును.
- భూతపిల్లిగడ్డ సువాసన, దీనిని దగ్గరుంచుకొనిన వ్యాధులురావు. మం గంధము వేసవిలో శరీరానికి రాసిన సువాసన.
- తుంగముస్తల చూర్ణము సున్నిపిండిలో కలుపుకొనిన సువాసన.
- కురువేరు నల్లగ సువాసన విసనకఱ్ఱగా వాడిన చల్లదనం. హితవుగ నుండును.
- యూకలిప్టస్ ఆయిలు దుర్వాసన పోగొట్టును.
- పచ్చకర్పూరము సువాసన. దుర్వాసన పోగొట్టును.
- నల్లగగ్గెర ఆకురసము దుర్వాసన పోగొట్టును.
- వేపచిగురు నమిలిన, వేపకషాయం పుక్కిలించినా నోటి దుర్వాస తగ్గుతుంది.

## దేహ పుష్టికరములు

- అమృతపాణి, అరటిపండు దేహానికి పుష్టినిచ్చును.
- అమృతఫలము పండ్లు తరచు తినుచుండిన బంగారంచేయు గుణమునిచ్చును.
- అంజూరపండు, ఉసిరికాయ దేహపుష్టి.
- అల్లము జఠరదీప్తినిచ్చును.
- ఆవుపాలు, ఖర్జూరపండు, ఊడగపండు, ద్రాక్షపండు పుష్టికరము.



- కాకోళిదుంప చూర్ణము 2 చిన్నాలు దేహపుష్టికరము.
- దోసగింజల చూర్ణము, పటికబెల్లము సమభాగములుగతీసి నూరి పూటకు తులం చొ॥న మంచినీరు అనుపానంగా రోజూ రెండు పూటలు సేవించిన మంచి పుష్టికరము.
- సేమియ పాలలోవేసి వండినది దేహపుష్టి.
- తియ్యదానిమ్మపండు, కొబ్బరిపాలు, చనుపాలు, గండుమీనుచేప, భూచక్కెరదుంప, కొబ్బరికురిడి బలకారులు.
- జీడిమామిడిపండు దేహపుష్టి. (మధ్యాహ్నం ప్రతిదినం తినాలి)
- తుత్తురిబెండ, ముద్రబెండ, దువ్వెనచెట్టు ఆకు, విత్తనములు, వేరు కషాయము బలము.
- దుయ్యతీగ (దూసరతీగ) సమూల కషాయము పంచదారతో తినిన దేహపుష్టి.
- నేలగుమ్మడి దుంప చూర్ణము ఆవువెన్న, పంచదారతో తినిన మిక్కిలి దేహపుష్టి.
- పన్నీరు 2తు॥ లోపలికి పుచ్చుకొనిన దేహపుష్టి.
- ఫిరంగిచెక్క దేహపుష్టి. దీనిని సేవించునపుడు అపత్యము చేయరాదు. కొన్నివస్తువులు కలిపి ఫిరంగాది లేహ్యము సేవించిన అనుకూలము.

## దేహబలము

- గసగసాలు తులం, కొద్దినీళ్ళతోనూరి అందులో పటికబెల్లంపొడిని కలిపి రోజు రెండుపూటలు సేవించిన శరీరానికి బలము.
- గుంటకలగర ఆకులను నీడన ఎండించి చూర్ణించి 5భా॥, మిరియాలపొడి 2భా॥ త్రికటుక చూర్ణము 2గ్రా॥, టెక్కలి కఱ్ఱ పొడి 2భా॥అన్ని కలిపి నూరి సీసాలో భద్రపరచి రోజు ప్రాతః కాలము 1/2 చెంచా తేనెతోకలిపి సేవించిన రోగనిరోధక శక్తి పెరుగును.

- అంజీరపండు ఎండుది సమస్త ఇంద్రియములకు బలము చేయును. వీని పరగడుపున తినవలెను. బాదంపప్పు పిస్తాపప్పుతో తినిన నీరస పడ్డవారి బలము చేకూరును.
- ఊడుగపండు (వెగటుగ నుండును) జఠరదీప్తి, బలము చేకూరును.
- కంద కుమ్ములో ఉడికించి, పైచర్మముతీసివేసి దానిలో పంచదార ఆవునెయ్యి కలిపి పుచ్చుకొనిన బలము.
- కర్బూజపండు చలవ, బలము. ద్రాక్షపండు బలము
- కోడిగ్రుడ్డు నీరుల్లిపాయతోను, అల్లపురసంతోను వండినది బలము కాగుచున్న నేతిలో కోడిగ్రుడ్డు చందమామను వేసి సగము ఉడికిన తర్వాత దించి దానిపై మిరియపుపొడి. ఉప్పుచల్లి పుచ్చుకొనిన శీఘ్రముగ జీర్ణము బలము కలుగును.
- ఘృతమరీచి భోజనకాలముందు ముందుగా నేతిలో మిరియపుపొడి కలిపిపుచ్చుకొనిన జఠరదీప్తి రుచి బలము కలుగును.
- ఘృతమరీచి భోజనకాలమందు ముందుగా నేతితో మిరియపుపొడి కలిపి పుచ్చుకొనిన జఠరదీప్తి, రుచి, బలము కలుగును.
- మాంసములో వేసి వండిన నీరుల్లిపాయలు తినిన దేహబలము.
- నువ్వుపప్పు కొబ్బరితో పుచ్చుకొనిన దేహబలము. బాగుచేసిన నువ్వులనూనె బలము.
- నేలగుమ్మడి (పాలుగలది) దుంప దేహబలము. ఎండిపోవుట అరికట్టును. దీని చూర్ణము ఆవువెన్న, పంచదారతో తినిన మిక్కిలి దేహబలము.
- నేలతాడిదుంప చూర్ణము ఆవుపాలతో తినినదేహబలము. పటికపంచదార, వేడినీళ్లతో పుచ్చుకొనినను దేహబలము. (40దినాలు పుచ్చుకోవాలి)
- పెనన్నేరుదుంప రసం, చూర్ణం బలము.



- బూడిదగుమ్మడికాయ, వేయించిన శనగలు, వెన్న, మెంతికూర బలకారులు.
- సాలామిశ్రి చూర్ణము పాలతో పుచ్చుకొనిన బలము.

## దేహములోని మలము -దుష్టజలము

- ఆకాశగరుడు దుంప చూర్ణం దేహంలోని మలమును వెడలించును. (25గ్రా॥లు 24 గంటలలో కొద్దికొద్దిగ ఇయ్యతగును.)
- ఆకుజెముడు ఆకురసము కడుపు, పొత్తికడుపులోనుండు దుష్టపదార్థములు, మలములను వెడలించును.
- తెల్లఈశ్వరి వేరు, కాడలు ఆకుల కషాయము దేహములోని మలములో వెడలించును.
- కచోరము దుంప కషాయం దేహములోని మలములను వెడలించును.
- కుంకుమపువ్వు దేహంలోని మలమును వెడలించును.
- గంధఫెరోజా లోపలికిచ్చిన దుష్టజలము, మలమును వెడలించును.
- గచ్చచెట్టు చిగురుటాకుల కషాయము దేహములోని మలముల వెడలించును.
- గుంటకలగర ఆకు కషాయం దేహములోని మలముల పోగొట్టును.
- చిన్నపల్లేరు సమూల కషాయము చలవ, బలము, మూత్రము వెంట పోవు ఇంద్రియము కట్టును.
- జటామాంసి దేహములోని మలముల వెడలించును.
- తురకవేప ఆకుల కషాయం దేహములోని మలముల వెడలించును.
- తమలపాకులు దేహంలోని దుష్టపదార్థములు తీసివేయును.
- తిప్పతీగ లేత ఆకుల చూర్ణము శరీరములోని ముఖ్య అవయువములలోని దుష్టద్రవములు పోగొట్టును.

- తేనె దేహములోని దుష్టవస్తువుల తీసివేయును. శుభ్రపరచును.
- తుత్తురుబెండ ఆకుల రసం దేహములోని మలముల వెడలించును
- దాల్చిన చెక్క చూర్ణము దేహంలోని దుష్టవస్తుకూటమిని కరగించును, విషముల విరుచును.
- నులిదడ (చామంతి, వాలంబ్రి) ఆకు రసము దేహములో ఏ అవయవమందైనా ముఖ్యముగా రొమ్మున ఉండెడి చీము-రక్తము దుష్టపదార్థముల తీసివేయును.
- నేల ఉసిరి (తెలుపు) సమూల రసం, చూర్ణం మలముల వెడలించును
- పెన్నేరుదుంప చూర్ణము దేహములోని మలముల వెడలించును.
- బలురక్కసి (పిచ్చికుసుమ) విత్తులనుండి తీసిన చమురు లోపలికి ఇచ్చిన దేహములోని మలములను వెడలించును.
- బావంచాలు చూర్ణం దేహములోని మలముల వెడలించును.
- బొక్కెనచెట్టు సమూలం జటామాంసితో కషాయంకాచి ఇచ్చిన మలముల వెడలించును.
- భూమిపంచకము చూర్ణము లోపలికిచ్చిన రక్తము శుభ్రపరచి, దేహములో పేరుకున్న, గట్టిపడిన రక్తం, చీమును వెడలించును.
- మాచిపత్రి ఆకుల తేలిక కషాయం దేహంలోని మలములను వెడలించును.
- మొక్కపుచెట్టు వేరు, మానుచెక్క కషాయం దేహంలోని మలము వెడలించును.
- సజ్జాక్షారము దేహములోని మలములను వెడలించును. దీనిని నీటితోగాని, నిమ్మపండ్లరసంతో గాని ఇవ్వవచ్చును.



- సీకాయ గుజ్జు లేక చూర్ణంతో చేసిన లేహ్యం పుచ్చుకొనిన మలము వెడలించును.
- సోపు దేహంలోని చెడ్డవస్తువులను తీసివేయును.

## దోష జ్వరము

- అక్కలకర్ర, సన్నరాష్ట్రము, శొంఠి వీని తేలిక కషాయం పక్షవాతం, దోషజ్వరం, సన్నిపాతజ్వరం వీనిలోపుట్టెడు మాంద్యము, నీరసం పోగొట్టును.
- ఉలిమిడిచెట్టు ఆకురసం, కషాయం దోషజ్వరం పోగొట్టును (ఆకుకూర వండి తినిన పథ్యముగా నుండును)
- ఉప్పుద్రావకము నీళ్ళతోగాని, వేప, నేలవేము మొ॥ వానితో తేలిక కషాయం యిచ్చిన దోషజ్వరము హరించును.
- హారతి కర్పూరం దోషజ్వరం హరించును.
- కస్తూరి నల్లమందుతో కలిపిఇచ్చిన కడుపులో పుండు అయ్యెడు దోష జ్వరం తగ్గును.
- కొండకసింద (ములుకసింద, చిన్న ఆకులు ముండ్లుగలచెట్టు. మానుపసుపని, జట్టవరుగోగని అంటారు.) దీని వేరు, ఆకురసం కషాయం దోషజ్వరం హరించును.
- చెంగళ్వకోష్టుచెట్టు వేరు చూర్ణం దోషజ్వరం హరించును.
- కామంచిపూరి (నిమ్మగడ్డి) దీని కషాయం జ్వరంలో ఇచ్చిన చెమట పట్టించి జ్వరం తగ్గించును.
- నేలతప్పిట (గ్రంధితగరము ఇది ఏటాలేచెడు చెట్టు, భూమినంటి ఆకులు ఒకదానికొకటి ఎదురుగానుండును) దీని కషాయం దోషజ్వరం హరించును.

- చినదూలగొండి వేరు కషాయం విషమజ్వరం హరించును.
- జిల్లేడుపాలు ఎండించి చేసిన చూర్ణం పూటకు 2 గ్రా॥లు యిచ్చిన దోషజ్వరం హరించును.
- తిప్పతీగ లేక వేరు కషాయం దోషజ్వరం హరించును
- దోసగింజలు, పంచదార కలిపి తినన దోషజ్వరం హరించును.
- మానుపసుపు, నేలవేము, తిప్పతీగ మొ॥ వానితో ఇచ్చిన విడిచివచ్చే జ్వరాలు హరించును.

## దగ్గు

- ఉసిరికాయలలోని పప్పు దగ్గును శమింపచేయును.
- అంజీరపండు ఎండుది పెద్దజీలకర్రతో తినిన దగ్గు హరించును.
- అటుకమామిడి వేరురసం, చూర్ణం దగ్గును హరించును.
- ఆరుగంట్ల కచోరము శీతలముగానుండు దగ్గును హరించును.
- ఉస్తి (ఉచ్చింత) ఆకుకూరగాని, పచ్చికాయలుగాని దగ్గును హరించును.
- కచోరములు తేనెతో పుచ్చుకొనిన దగ్గుపోవును.
- కతీర బాదంచెట్టు జిగురు (తెల్లగ, పెలుచుగ, వాసనలేక చేదు, నీళ్ళలో కరుగును.) నుసదగ్గును పోగొట్టును.
- కృష్ణతులసి ఆకురసము సేవించిన దగ్గుపోవును
- ఖర్జూరకాయ దగ్గును హరించును.
- గంటుభారంగి వేరుగంధము 1/2 తు॥ దగ్గును పోగొట్టును
- గుంటకలగర ఆకుకూర తినిన దగ్గుపోవును
- చాగనారమట్టలు దుంపతోచేసిన క్షారము, లేహ్యము దగ్గును హరించును.



- చించలము సమూల కషాయము త్రాగిన దగ్గు పోగొట్టును. (కోడిజుట్టు చెట్టు, ఎర్ర పెరుగుతోటకూర)
- తమలపాకుల రసం తేనెతో కలిపిగాని, వెచ్చచేసి తీసిన రసంగాని దగ్గును అణచును.
- తలుమణిచెట్టు వేరు, ఆకురసము దగ్గు నణచును.
- మిరియాలపొడి పాలలోకలిపి, బెల్లముచేర్చి ఇచ్చిన జలుబు, దగ్గు తగ్గును.
- గేదె నేతిలో వేయించిన మిరియాలు 10-15 పుచ్చుకొనిన జలుబు, దగ్గు పోవును.
- శిశువులలో అజీర్తివలన దగ్గులకు రెండు ఉప్పుపలుకులు కరక్కాయతో సానపై గంధముతీసి, దానిని రెండు శనగగింజలంత తేనెతోచేర్చి యిచ్చినచో విరోచనమై తరువాత దగ్గు తగ్గును.

## నడుము నొప్పి

- అంజూరపండు అక్రోటుతో తినిన నడుము నొప్పి తగ్గుతుంది.
- అక్కలకర్ర చూర్ణము మలుగునొప్పిని హరిస్తుంది.
- కర్పూరతైలము, యూకలిప్టస్ ఆయిలు రాసి వేడి కాపువేసిన నొప్పి హరించును.
- కారుమునగ వేరుచెక్క మెత్తగానూరి నూనెలో కలిపి రాసిన నడుమునొప్పి హరించును
- ఖర్జూరకాయ నడుమునొప్పి తగ్గిస్తుంది.
- కోడిగ్రుడ్డు పచ్చసొన, మైనపుతైలములో వేసి షాజిర పొడుము కలిపి, కాగితముపైవేసి కొద్దిగ ఆరనిచ్చి నడుముపై వేసిన నడుమునొప్పి హరించును.
- పెద్దనల్లేరు ఆకులరసం రెండువంతులు, నువ్వులనూనె ఒక వంతు కలిపి

కాచిన తైలము నొప్పిగలచోట రాసిన తగ్గును.

- పెన్నేరుదుంప, శొంఠి నీటితో అరగదీసి పట్టు వేసిన నొప్పితగ్గును.
- మహిసాక్షి గుగ్గిలము, యూకలిప్టస్ ఆయిలులో కలిపి నూరి పట్టువేసిన తగ్గును.
- రాతిసున్నము వడగట్టిన పెరుగులోకలిపి పట్టువేసిన నొప్పి తగ్గును.
- వేపనూనెను జాయింటు నొప్పులకు రుద్దిన బాగా పనిచేయును.

## నత్తి

- ఆకుపత్రి (ముద్దదాల్చిన ఆకు) చూర్ణము నోటిలోఉంచుకొని చప్పరిస్తుంటే నత్తిపోవును.
- మొమ్మయి ముక్కతో తేనెకలిపి నాలుకకు పట్టించిన నత్తిపోవును.
- రాత్రి పడుకోబోయేముందు నాలుకపై పటిక చూర్ణం రుద్దిన మాటల తడబాటు మొద్దుమాటలు తగ్గును.

## నడుముకు సత్తువ చేయునవి

- ఉడుము మాంసము నడుముకు బలము చేకూర్చును.
- కొర్రలు నడుముకు బలము. (వాతము, వేడిగానెయ్యి, పంచదార వాడుట మంచిది.)
- పెద్దపిల్లపీచర (శతావరి, పిల్లతీగ) తేనెతో చేసిన మురబ్బాగాని దీని కషాయముగాని నడుముకు బలము చేయును. (చలవ)
- పెన్నేరు దుంపను నేతిలోవేసి కాచి ఆ నేతిని పూటకు 1-2 తూలాల చొ॥న రెండుపూటలు పుచ్చుకోవాలి. (భోజనకాలమందు ప్రథమ కబళముతో పుచ్చుకోవాలి)
- మెంతికూర తరచు తినుచుండిన నడుముకు సత్తువనిచ్చును. (కూరలలో ఎక్కువ వాడవచ్చు)



## నరములకు సత్తువ

- అంజూరపండు పరగడుపున తినిన నరములకు సత్తువనిచ్చును.
- గవ్వపలుకు సాంబ్రాణి చూర్ణము 3తు॥, నువ్వులనూనె 15 తు॥కలిపి కాచి, చల్లార్చి శరీరానికి మర్ధనచేసిన నరాలు దృఢముగా నుండును.
- దువ్వెనకాయ (పాపిడికాయ, ముద్రబెండ) గింజల చూర్ణము పంచదారతో కలిపి తీసుకొనిన శక్తిపెరుగును. వేరు పాలలో మరిగించి త్రాగిన నరాలకు బలము.
- పెన్నేరుదుంపను ముక్కలుగకోసి, నేతిలోవేయించి అన్నములో కలిపి తినిన బలము చేకూరును.
- పల్లేరుకాయల చూర్ణము తీసుకొనిన నరాలకు శక్తిపెరుగును.
- రోజూ ఆహారంతోపాటు తేనె సేవించిన మంచిది. లేదా రెండు పూటలు తేనెను పాలలోగాని, నీటిలోగాని కలుపుకుని సేవించిన పక్షవాతమురాదు. బ్లడ్ ప్రెషరు, నరాలబలహీనత హరించి, బలంచేకూరును.
- గోరోజనము ఆవునేతిలోగాని, ఆవు వెన్నలోగాని కలిపి నూరి దానితో మర్ధనచేసిన పట్లుదప్పిన కాళ్ళనరములకు సత్తువజేసి నడవ శక్తికలుగును.
- తుంగముస్తలు తలలోని నరములకు సత్తువచేయును.
- అంబరు నరముల బలహీనత పోగొట్టును. (కస్తూరివలె చిన్న మోతాదులుగ వాడవలెను.)
- అక్కలకర్ర చూర్ణము లేక కషాయము నరములకు సత్తువ చేయును.
- ఆవనూనె నరములకు సత్తువచేయును. వాత తత్త్వము గలవారికి మంచిది.
- కసివిందచెట్టు ఆకురసం వెన్నతోగలిపి మర్ధనచేసిన నరములకు సత్తువ. బలము.

- కప్పను ఉడుకబెట్టి తీసిన చమురు నరములకు సత్తువ
- కానుగచెట్టు మాను చెక్క ఆముదములో వేసి కాచి మర్దనచేసిన పడిపోయిన కాళ్ళు చేతులు బాగగును.
- చలువమిరియాల చూర్ణము నీటితో తీసుకొనిన నరములకు సత్తువ
- చామంతి పుష్ప (ధారణవల్లి) నరములకు సత్తువనిచ్చు చూర్ణము. (కషాయం పనిచేయును).
- చేదుబీర గింజల చమురు ఆముదములో గలిపి మర్ధనచేసిన నరాలకు సత్తువ.
- జటామాంసి నరములకు సత్తువ (పూటకు 5గ్రా॥)
- తేయాకు మితముగ పుచ్చుకొనిన నరములకు సత్తువ.
- నీరుల్లిపాయలు నరములకు సత్తువ
- పారిజాతపు చెట్టు ఆకురాసము, కషాయము నరములకు సత్తువ.
- ముషిణిచెట్టు పండుగుజ్జుతో మర్ధనచేసిన నరములకు సత్తువ.
- మైనము తైలముతో మర్ధనచేసిన నరములకు సత్తువచేయును.

## నల్ల దబ్బ

- బోడతరము సమూలము నీడన ఎండించి చూర్ణించి సమముగ పంచదారకలిపి ఉదయం 5-20గ్రా॥ క్రమక్రమంగా హెచ్చించి తగ్గించి 20-40 దినములు పుచ్చుకొనిన నల్లదబ్బకు బలముచేయును.
- మెంతులు నల్లదబ్బకు సత్తువచేయును.
- రూమిమస్తకి వట్టిది తినిన నల్లదబ్బకు బలముచేకూరును.(వేడి నీళ్ళతో తినాలి)
- లవంగాలు నల్లదబ్బకు బలముచేయును.



- ఉలవల కషాయము నల్లదబ్బలో పుట్టెడు కంతులు హరించును.
- వేయించిన శనగలు నల్లదబ్బకు బలము
- అంజీరపండు 40 దినములు పెద్దజీలకర్రతో తినిన నల్లదబ్బ ఉబ్బుటను పోగొట్టును.
- కత్తిమందు చెట్టు (బొమ్మజెముడు) పచ్చిపాలలో నూనెపోసి కాచి, ఆ నూనెలో మరికొంత నూనె కలిపి కొద్దిమోతాదుగ లోపలికిచ్చిన నల్లదబ్బ గట్టిపడుట, పెద్దవి అగుట వలన కలిగిన దారుణ మలబద్ధకము పోగొట్టును.
- చేదుబీర పచ్చికాడల తేలిక కషాయం (50తు॥లు నీరు, 20 చిన్నాల కాడలు వేసి దింపుట) Nitro Hydrochloric acid అను పులుసు గలిపి 1-2 ఔన్సుల చొ॥న దినమునకు 3-4 సార్లు ఇచ్చిన మన్యపు జ్వరమువలన కలిగిన నల్లదబ్బ పెరగడము నివారించును.
- చేదుబాదము లోపలికిచ్చిన నల్లదబ్బలోని అభ్యంతరములను, జబ్బులను తీసివేయును.
- ములుమోదుగచెట్టు ఆకు, వేరుచెక్క రస, కషాయములు నల్లదబ్బలో పుట్టిన రోగములను హరించే శక్తి శరీరంలో శీఘ్రముగా వ్యాపించును.
- వస నల్లదబ్బ రోగములను పోగొట్టును
- సోపు నల్లదబ్బను శుభ్రపరచును.

## నాడాపాము

- అక్రోటుపండు రోజుకొకటి చొ॥న ఉదయము, సాయంత్రము తినిన నులిపురుగు చచ్చును.
- అక్రోటుపళ్ళను నీళ్ళలో నానబెట్టి 1/2 చెంచా నీటిని కొన్నిసార్లు త్రాగించిన చిన్నపిల్లల కడుపులోని నులిపురుగులు చచ్చును.
- ఇసుకదారికూర సమూలము21/2తు॥ నూరి, పలుచగానుండునటుల

నీరు కలిపి త్రాగవలెను. తిరిగి 5వ దినమున మరల త్రాగవలెను. (ఉదయం 10-11 గంటల మధ్య త్రాగాలి. పురుగులు చచ్చును.)

- ఉసిరిక రసంతో కొబ్బరిపాలు కలిపి వారంరోజులు త్రాగిన లద్దెపురుగు, బద్దెపురుగు చచ్చును.
- కొబ్బరిబొండా వలిసి దొక్కలకున్నపొట్టను విడదీసి ఆ పొట్టను అలాగే సేవించిన నాడాపాములు చచ్చును.
- గాడిదగరప మొక్కను ఒకరాత్రి మజ్జిగలోవుంచి, తీసి ఎండబెట్టి చూర్ణించి తీసుకొనిన నులిపురుగులు చచ్చును.
- గింజలుతీసిన ఖర్జూరకాయలు నిమ్మరసంతోనూరి ప్రతిరోజు త్రాగుచుండిన కడుపులోని నులిపురుగులు మలంద్వారా పడిపోవును.
- నీరుల్లిపాయల రసం రోజూ చెంచాప్రమాణంలో సేవిస్తే కడుపులో ఉన్న నులిపురుగులు మలంద్వారా బయటకి వచ్చును.
- మోదుగమాడ పొడి చెంచా కొంచెం నీళ్ళలో కలుపుకొని త్రాగిన ఏలికపాములు నశించును.
- వాయువిడంగముల పొడి నీటిలోకలిపి త్రాగిన చచ్చును.
- వేపగింజల చూర్ణము రోజు 1/2 గ్రా॥ ఉదయంపూట తినిన నులిపురుగులు పోవును. (చూర్ణం తమలపాకులో పెట్టుకొని తినాలి.

## నారికురుపు

- అత్తపత్తి ఆకు ముద్దగానూరి నారికురుపుపైవేసి కట్టిన హరించును.
- చిక్కుడు ఆకును ముద్దుగానూరి, నువ్వులనూనెలోవేసి కాచి ఆ తైలములో దూది తడిపి నారికురుపుపైవేసి కట్టిన హరించును.
- ప్రతినిత్యము భోజనానికిముందు 1/2తులం నెయ్యి సేవిస్తే నారికురుపు హరించును.



- మునగాకు నూరి కట్టిన నారికురుపులు హరించును.
- సీతాఫలము ఆకు నూరికట్టిన నారికురుపులోని పురుగు బయటకు వచ్చును.

## నాలుక

- నాలుకపై పొక్కులు లేచిన చేదుదొండకాయ బద్దతో రుద్దిన తగ్గును.
- అక్కలకర్ర కషాయము పుక్కిలించిన నాలుక మొదటనుండు రెండు మాంసగ్రంథుల రోగము నివారణమగును.
- 1:11 నీళ్ళుగలిపిన గంధకద్యుతి sulphuric acid పుల్లకు దూదిచుట్టి దానితోతీసి నాలుకకురాసిన నాలుకపూత, పొక్కులు, జిహ్వాదోషములు, నయమగును.
- చెంగల్వకోష్టు నీటితో తీసిన గంధము నాలుకకు రాయచుండిన రోగములు నశించును.
- కోష్టువస, సైంధవలవణం, మిరియాలు, పిప్పళ్ళు, ఆగరు, శొంఠి, తుంగముస్తలు నీళ్ళతోనూరి గంధముతీసి నాలుకకు రాసిన నాలుకయందు రోగములు నశించును.
- మొమ్మయి 1గ్రాము యిప్పపువ్వు సారాతోనైన, తూతికపండ్లరసముతోనైన, మసరపప్పు కషాయముతోనైన కలిపి అంగిటపట్టించిన కొండనాలుక వాపునకు, గొంతువాపునకు పనిచేయును.
- మిరియాల తేలిక కషాయము పుక్కిలించిన కొండనాలుక వాలడం నివృత్తించును.
- చిన్నపిల్లల నాలుకపై వసగంధము పూసిన మాటలు శీఘ్రముగా వచ్చును.
- చిన్నపిల్లలకు కొద్దికొద్దిగ వస తినిపించుచుండిన నాలుక పలుచబడును.
- వస, చెంగల్వకోష్టు, మిరియాలు, పిప్పళ్ళు, తుంగముస్తలు నీళ్ళతో గంధం

తీసి నాలుకకు రాయుచుండిన నాలుకయందు కలుగు రోగములు హరించును.

- పొంగించని వెలిగారము షుమారు 4తు॥ చూర్ణం ఔన్సు తేనెలో కలిపి వ్రేలితో 2-3సార్లు రాసిన బిడ్డకు నోటిలో పొక్కులు పుండ్లు నయమగును.
- ఔన్సుతేనెలో 8 తు॥ వెలిగారపు చూర్ణం 8 ఔన్సుల నీటిలో కలిపి పుక్కిలించుచుండిన నోటి రసపుపట్టు పుండుమానును.
- సైంధవలవణం, చంగళ్వకోష్టు, అక్కలకర్ర, యష్టిమధుకము నీళ్ళతో గంధంతీసి నాలుకకు రాయుచుండిన జిహ్వాదోషము నాలుకరోగము హరించును.

## నాసిక (పీనస రోగము)

- అల్లము నాసిక వ్యాధులను పోగొట్టును. పార్శ్వపునొప్పి ఏవైపు ఉండిన ఆవైపు ముక్కులో 3-4 చుక్కలు అల్లపురసం, కుంకుమపువ్వువేసి గుడ్డ, దూది తడిపి 3 రోజులుచేయాలి.
- ఇంగువ నీళ్ళలో కలిపి పార్శ్వపునొప్పిగల పార్శ్వపుముక్కులో పోసిన నొప్పి తగ్గును.
- ఉలిమిడిచెట్టు ఆకు పొగపుచ్చుకొని. ఆ పొగను ముక్కురంధ్రముల నుండి వదలిన కుదురును. పుండు నయమగును.
- కాకిదొండపండ్లు మెత్తగానూరి, కొబ్బరి నూనెలోగలిపి, కాచి ముక్కులోవేసిన దుర్గంధపు పీనస, ముక్కులోని పుండ్లు మానును.
- కృష్ణతులసి ఆకుల చూర్ణము పీల్చిన ముక్కులోని పుండు, పీనస హరించును.
- (సుర్మా) నీలాంజనము ముక్కురోగములు పోగొట్టును.
- పొగడపువ్వుల చూర్ణమును నశ్యముగా పీల్చిన తీవ్రజ్వరము, తలనొప్పి, పడిశపునీరు తగ్గును.



- మనసాంభ్రమును పసుపు లేక మానుపసుపు రసములో కలిపి ముక్కులో వేసిన చిరకాలమునుండికారు రసికనీరు, చీము కట్టును.
- మునగవిత్తుల చూర్ణము ముక్కులోగలుగు వ్యాధులు హరించును.
- రసాంజనము నాసిక రోగములు పోగొట్టును.
- సరస్వతి ఆకు చూర్ణము ముక్కులో పుండునకు చల్లిన పోవును.

## నిదుర

- అరికాళ్ళకు నువ్వులనూనె మర్ధనచేసిన శీఘ్రముగా నిద్రవస్తుంది.
- అడవిద్రాక్ష వేరు చూర్ణం 1 మిస్కా సారాయితో కలిపి త్రాగిన మంచి నిద్రవస్తుంది.
- ఉలిమిచెట్టు మాను కషాయం ఇచ్చిన నిద్రవస్తుంది.
- కురాసాని ఓమము (పలుచని, సన్నని గింజలు) లోపలికిచ్చిన నిద్ర వస్తుంది.
- కప్పు వెచ్చనిపాలలో కొంచెం తేనె కలుపుకొని పండుకునేటప్పుడు త్రాగిన నిద్రవస్తుంది.
- కొత్తిమీర ఆకు నూరినముద్ద 20గ్రా॥ పుచ్చుకొనిన నిద్రరాగలదు.
- గసగసాలు 5గ్రా॥ తినిన చలవచేస్తుంది. (రోజు తినరాదు)
- గోరింతపువ్వులతో తలగడనింపి, తలక్రిందపెట్టుకొనిన నిద్ర వస్తుంది.
- గసగసాలను మెత్తగానూరి చూర్ణించి మెదడుప్రాంతంలోగట్టిగా మర్ధించిన క్రమంగారోజూ సుఖనిద్రపట్టును. వెచ్చచేసి మూటకట్టి వాసనచూసిన నిద్రవచ్చును.
- జాజికాయను నేతిలో మెత్తగానూరి ఆ మిశ్రమం కణతలకు పట్టుగా వేసిన బాగా నిద్రపట్టును.
- ధనియాల లేత కషాయం త్రాగిన బాగా నిద్రవస్తుంది.

- పగడపుతీగ (గువ్వగుత్తి చెట్టు) రసం తులం తీసుకొనిన చలవ.
- పచ్చి నీరుల్లిపాయ తినిన నిద్రతెచ్చును.
- జాపత్రి తనిన నిద్రతెచ్చును.
- వెలగచెట్టు బెరడుతో గంధంతీసి కణతలకుపట్టిస్తే నిద్రవస్తుంది.
- సహదేవి వేరు చితుకగొట్టి శిరస్సునకు కట్టిన నిద్రవస్తుంది.
- వెలగపండు చిప్పను బియ్యపుకడుగుతో గంధంతీసి కనురెప్పల పైన, కణతలపైన రాస్తే త్వరగా నిద్ర వస్తుంది.
- రత్నపురుష (నేలకొబ్బరి) ఆకులు కాడలు కొబ్బరినూనెలోగాని మంచినూనెలోగాని వేసి కాచి, చల్లార్చి ఆతైలాన్ని అరికాళ్ళకు రాస్తే రక్తపోటు గలవారికి సుఖంగా నిద్రపడ్తుంది. వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది.
- పోస్తుకాయ (నల్లమందుచెట్టుకాయ) తేలిక కషాయము లోపలికి ఇచ్చిన నిద్ర తెచ్చును. దీని చూర్ణము వైనులో కలిపి ఇచ్చినను నిద్రతెచ్చును.

## నపుంసకత్వము పోగొట్టునవి

- ఆకుపత్రి (ముద్దాల్చినచెట్టు) ఆకు చూర్ణం 2గ్రా॥ పుచ్చుకొనిన హరించును. వీర్యపుష్టి, వీర్యస్తంభన కలుగును.
- ఆరుద్రపురుగుల చూర్ణము లేహ్యములో కలుపుకొని తినిన నపుంసకత్వము పోవును.
- ఇప్పచెక్క చూర్ణం చేసి తేనెతో తినిన నపుంసకత్వం పోవును.
- జాజికాయ నూనె, అరఖు 2 చుక్కల మోతాదు.
- దువ్వెనచెట్టు (శతపుష్ప గుండ్రని పెద్దఆకులు, పచ్చనిపూలది.) ఆవుపాలు కాస్తూ దీని ముదురు పచ్చివేరుతో త్రిప్పిన గట్టిపడి చూర్ణమగును. ఆ చూర్ణం 10 గ్రా॥లు, చక్కెర ఆవుపాలతో కలుపుకొని తినిన నపుంసకత్వము హరించును.



- నేలగుమ్మడి దుంప (తెల్లగ, జిగటగా ఉండును) చూర్ణము ఆవు వెన్న, పంచదారతో తినాలి. పూటకు 5 గ్రా॥లు. లేక చూర్ణానికి సమంగా పటికపంచదార షుమారు గిద్ద ఆవుపాలతో సేవించాలి.
- పెన్నేరు (అశ్వగంధ, ఏటా లేచేదు చిన్నచెట్టు) దుంప చూర్ణము, గంధము లింగమునకు రాయుచుండిన నపుంసకత్వం తొలగును. కషాయంలో సమూల గసాలు తగిన పంచదార కలిపి పుచ్చుకొనిన పుంసత్వము కలుగును.
- సగముడికిన కోడిగ్రుడ్డు పచ్చని చందమామలో 1గ్రా॥ మెమ్మయి కలిపి రోజుకు ఒకసారి చొ॥న రెండురోజులు మాంసము, రొట్టె పథ్యముగా పుచ్చుకొనిన పుంసత్వము కలుగును.
- కొబ్బరినూనెలో 2గ్రా॥ మొమ్మయి కలిపి శిశ్నమునకు, బీర్జములకు రాసిన మంచిది.
- నేతిలో కోడిగ్రుడ్డు చితకగొట్టివేసి, పచ్చసొన చందమామ గట్టిపడకుండా ఉండులాగున వెంటనేతీసి దానిలో 2గ్రా॥ మొమ్మయి కలిపి పుచ్చుకొనిన మగతనం వృద్ధియగును.
- చిన్నపల్లేరు సమూల రసము, కషాయము పుచ్చుకొనిన నపుంసకత్వము నివారణమగును.
- చిన్నపల్లేరు చూర్ణము, నువ్వులపిండి, మేకపాలు కలిపి ఆ మిశ్రమాన్ని తేనెతో తీసుకొనిన వారం రోజులలో మగతనం వచ్చును.
- ఉమ్మెత్త, మిరియాలు, పిప్పళ్ళు, పొడుంకొట్టి తేనెతోకలిపి లింగమునకు రాసి సంభోగించిన స్త్రీకి తృప్తికలుగును.

## దుష్ట వ్రణములు

- ఇరుగుడు అగరు, బొంతచెముడు, మామిడి, దేవదారు నీవి చెక్క రసములో నూనెపోసి కాచిన తైలము పూయుచుండిన దుష్టవ్రణములు హరించును.
- ఊసరవెల్లి (తొండ) మాంసము పైనవేసి కట్టిన దుష్టవ్రణములు హరించును.

- ఒద్ది (మేడాసింగిచెట్టు) చెక్క చూర్ణం మానెలోగాని, వేపనూనెలోగాని కలిపి పూసిన మానని వ్రణములు మానును.
- కుసుంబాచెట్టు విత్తులనుండి తీసిన తైలము వ్రణములకు పూసిన నయమగును.
- గంగరావి చెక్కరసము వ్రణములు పోగొట్టును. కషాయముతో కపాలమాద మొ॥ వ్రణములు కడిగిన మానును.
- గంగసింధూరము (బొట్టు పెట్టుకుంటారు) లేపనము, పాలాస్త్రీ లేక కొన్ని మందులలో కలిపి వాడిన వ్రణములు మానును.
- గాయపాకు (బీజపత్రము) కాడలు నూరి కట్టిన వ్రణముల పుండ్లను మాన్పును. త్వరగా కలునుకొని పుండుగాకుండా మాన్పును. వాపుతీయును. ఇరుకు నొప్పులు హరించును.
- గుగ్గిలము నూనెలో వేసి నూరుచు, నీళ్ళతో 4, 5 సార్లు కడిగివన జిగురువచ్చును. దానిని దళసరి గుడ్డకువేసి, పట్టువేసిన దెబ్బలవాపు, గాయములోని దుష్టరక్తము శుభ్రపరచును.
- జంగాలిపచ్చ (రాగికిలము) దుష్ట కుళ్ళు వ్రణములపైన వేసిన శుభ్రపరచును.
- గోపీచందన్ (తువరిమన్ను) పైనపూసిన దుష్టవ్రణములు పోవును.
- పసుపునూరి కట్టినా, పసుపుగుండ నీళ్ళతో కలిపి కట్టినను దుష్ట వ్రణములు మానును.
- పెద్దదూలగొండి ఆకులకు ఆముదము చరిమి వెచ్చచేసి వేసిన వ్రణము మానును.
- మైలతుత్తము ఇతర వస్తువులతో కలిపి పైన పూయుట వలన దుష్టవ్రణములు తగ్గును.
- వేపనూనె పైన పూయుటవల్ల వ్రణములలోని క్రిములు చచ్చును పురాణ వ్రణములు మానును.



- సరస్వతి ఆకు చూర్ణం పుండ్లకు, వ్రణములకు పైనచల్లిన తగ్గును. ఆకునూరి కట్టాలి.

## నీళ్ళ విరోచనములు

- అడ్డసరపు ఆకుల రసము తీసుకున్న హరించును.
- ఉసిరిక ఆకురసము, పండు లేక ఎండుకాయల కషాయము, పండు ఉసిరిక వరుగు చూర్ణము విరోచనములు కట్టించును.
- ఓమము, మిరియాలు, ఉప్పు సమపాళ్ళుగ కలిపి పరగడుపున తినిన అజీర్తి పోవును.
- ఓమము నూనె పంచదారలోగాని, నీళ్లలోగాని, తమలపాకుమీదగాని ఒక చుక్క వేసి తినిన నీళ్ళ విరోచనములు కట్టును.
- కానుగచెట్టు ఆకుల రసము లోపలికిచ్చిన నీళ్ళవిరోచనాలు కట్టును.
- కాఫీపొడి గాఢకషాయము నీళ్ళవిరోచనాలు కట్టించును.
- కామాక్షిపురి (సువాసనగల గడ్డి) దీనితో చేసిన నూనె 10 చుక్కలు హరించును.
- కొడిశపాలచెట్టు విత్తుల సారము విరోచన హరము.
- కొబ్బరిపువ్వు (లేత మొక్కలోనుండు గుజ్జు, ఖర్జూరపువ్వు, ఈత పువ్వు హరించును.
- జామచెట్టు పచ్చికాయల కషాయముగాని, నమిలి మ్రింగిప విరోచనములు హరించును.
- బొప్పాయిపండు తినిన పురాణ నీళ్ళవిరోచనములు హరించును.

## నేత్రములు

ఈ రోగములు 96 రకములు :–

1) కనులు ఎరుపెక్కి పోటుగలిగి, నీరుగారిన వాయ్వుభిష్యందములు.

2) కనులు ఇరుకునబడి మెరమెరలాడుచుండిన పైత్యాభిష్యందములు.

3) కనులు పుసులు కట్టి దురదలు కలిగిన యెడల శ్లేష్మాభిష్యందములు.

4) కనులయందు కొయ్యకండలు పెరిగి బాధపెట్టిన రక్తాభిష్యందములని చెప్పెదరు.

నేత్రరోగములు పోగొట్టు సాధనములు :-

1) కట్లు 2) పట్లు 3) పథ్యములు 4) కాటుకలు 5) నస్యములు 6) తైలములు 7) భేదనము 8) ఔషధములు 9) అద్దములు

అనిల-కఫ-పిత్త-రక్తములను 4 నాడులు తమ స్వభావములు మాని మరియొక రీతిన నడచుటయే కనులకు మిక్కిలి రోగములు గల్గి అభిష్యందములని పేరు.

కట్లు :-

ఎ) తమలపాకులు, కానుగాకులు, ఉమ్మెత్తాకులు వేర్వేరుగ కనులకు వేసి కట్టినయెడల అభిష్యంద రోగములను మాన్పించును.

బి) రెప్పలయందు నొప్పులున్నను, కనులు పుసికట్టుచుండినను, నీరుకారుచుండినను, తులసి ఆకు, పొన్న గంటియాకు, నల్లతుమ్మ ఆకు, సన్నకసిందాకు, మారేడాకులు వేరువేరుగా ఆవునేతిలో వేసి కట్టాలి.

పట్లు :-

ఎ) కరక్కాయ, శిలాజిత్, ఎర్రరంగు శుద్ధరాయి, సైంధవ లవణం, మానుపసుపు నీటితోనూరి కనులకు పట్టించిన అభిష్యంద రోగములు మానును.

బి) మానుపసుపు, గైరికము, తుంగముస్తలు మేకపాలతో నూరి కనులకు బట్టించిన సమస్తవిధములైన కంటి జబ్బులు మానును.

సి) నల్లమందు, మాద్సత్తు, పటిక, గంజాయి, విత్తులు, లవంగములు



ఒక్కొక్కటి చిన్నం చనుబాలతోవండి పట్టువేసిన యెడల నేత్రబాధలు పోవును.

పథ్యములు :- గుంటకలగర, చేదరాశికూర, గలిజేరు, చిర్రికూర, పొన్నగంటి కూర, పాయిలాకు, కొయ్యతోటకూర, చింతపొట్టు మొ॥ ఉడికించిన కూరలు, పలుచని ఆవు మజ్జిగ పథ్యపదార్థములు.

అపథ్యములు :- ఎండిన కూరలు, పెరుగు, ఇంగువ, మాంసము, కల్లు, నువ్వులు, ఎక్కువ నీరు త్రాగుట, మినప బూరెలు, ఉప్పు, తాంబూలము, ఎండలో నుండుట, కోపము, రమించుట, ప్రయాణము, స్నానము (తల) మానవలెను.

## నేత్ర రోగములు

- అడ్డసరపు పువ్వులు కళ్ళకుకట్టిన నేత్రరోగములు పోగొట్టును.
- అడవికంద ఉడికించి కట్టిన నేత్రరోగములు పోవును.
- అడవి ఉలవల గింజల చూర్ణం లేక గంధము కండ్లకలకలు, ఎరుపులు, పొరలు హరించును. కంటిలో నలకపడినప్పుడు ఆ గింజ కడిగి నలకయున్న స్థలములో ఉంచిన కనుగొలికిలోకి తెచ్చును.
- ఇప్పనూనె కళ్ళకు మేలుచేయును.
- ఉలవకషాయము నేత్రవ్యాధులు హరించును. ఉలవచారు పథ్యం.
- ఉసిరికాయ నేత్రములకు చలవ. ఎండు ఉసిరిక పప్పులోపలి గింజలు తీసివేసి కలిలోనానబెట్టి, మెత్తగా నూరి మాడుపట్టునవేసి, గంట ఉంచి సీకాయతో తలరుద్దుకొనిన మెదడులోనివేడి శాంతించును. నేత్రాలకు చలవ.
- యాలుకలు నేత్రములకు మంచిది. ప్రేగులకు నష్టము. విరుగుడు పంచదార.
- కరక్కాయ, కవిరి సమభాగములుగ నీళ్ళతోనూరి కళ్ళకు పట్టు వేసిన రోగము హరించును.

- కలకండ మితముగ తినిన కళ్ళకు మంచిది. ఎక్కువ తినిన గురదాలకు నష్టము.
- కొతిమేర ఆకురసం చనుబాలలో కలిపి వేసిన, ఆకు వెచ్చచేసి కళ్ళకు కట్టిన హరించును.
- అల్లిచెట్టు ఆకులను దంచి అందులో వేడినీళ్ళుపోసి పిసికి, వడబోసి ఆ నీళ్ళను కళ్ళలో వేసిన పొరలు పోవును. ఆ నీళ్ళతో కళ్ళు కడిగినా నేత్రవ్యాధులు హరించును.
- కంపిల్లము ఉసిరిక పళ్ళరసంతోగాని, కాయలరసంతోగాని మెత్తగా నూరి కణికలుచేసి నీళ్ళతో అరగతీసి కళ్ళలో పెట్టుకొనిన నేత్రరోగములు పోవును.
- కలబంద పై తొక్కకోసి, లోపలిపలుకులు నీళ్లతో శుభ్రంగా కడిగి పైన, క్రింద పటికపొడి వత్తుగాచల్లి సన్నపాటి గుడ్డలోగట్టి దానితో కండ్లపైన అద్దుచుండిన ఎరుపులు, ఒరుపులు, నీరు, పుసి మానును.
- తమలపాకుల రసం కళ్ళలో పిండిన నేత్రవ్యాధులు, రేచీకటి పోవును.
- పాటలగంధి ఆకురసం కళ్ళలోపిండిన కూనలు మొ॥ నేత్రరోగాలు పోవును.
- నీరుల్లిపాయల రసం 2 చుక్కలు కళ్ళలో వేస్తుంటూ కళ్ళకలకలు హరించును.
- నందివర్ధనచెట్టు పండుటాకుల రసాన్ని 1-2 చుక్కలు కళ్ళలో వేసిన కళ్ళ కలకలు పోవును.
- బొక్కెన ఆకు వెచ్చచేసి కట్టిన నేత్రవాతము, నొప్పి అణచును.
- పన్నీటితో గుడ్డతడిపి, ఆ గుడ్డకు రూమిమస్తకి పొగబట్టి అది కళ్ళపై వేసిన సమస్తరోగాలు హరించును.
- జాజికాయ పచ్చిదాని రసం నీళ్ళలో కలిపి కళ్ళలో వేసిన నేత్ర రోగాలు హరించును.



- వాము రసము కొద్దిగ పుచ్చుకున్న నేత్రవ్యాధులు హరించును.

## నేత్రములకు బలకారులు

- ఇప్పనూనె తలకుఅంటిన వెంట్రుకలకు బలం. నేత్రములకు మేలు.
- కర్పూరశిలాజిత్ (తెలుపు-పసుపు) భస్మము దృష్టికి బలము.
- కల్లు, కాఫీ, గబ్బిలరక్తము నేత్రాలకు కాటుకవలెపెట్టిన మేలు.
- గైరికము (పాషాణం, స్వర్ణకాలు, జేగురువంట) ఆవుపాలతో పూటకు 4తు॥ కళ్ళకు చలవ.
- చిర్రికూర సమూల కషాయము కళ్ళకు మేలు. రుచి, జీర్ణము కూడ.
- పొన్నగంటికూర సమస్త నేత్రరోగములు హరించును. దీని పసరుకు సమముగా నువ్వులనూనెగాని, కొబ్బరినూనెగాని కలిపి పసరు ఇగురు వరకు కాచి, తలకుమర్ధించిన హరించును.
- నులిదండ (చేమంతికాయలు, మెలికాయలు) ఆకురసము 1 తు॥ కళ్ళకు మేలు.
- నేలతంగేడు అల్లపురసముతో 10గ్రా॥లు పుచ్చుకొనిన కళ్ళకు తేజస్సు ఇచ్చును.
- నువ్వుపువ్వుల రసం కళ్ళలోపిండిన నేత్రవ్యాధులు తగ్గును. నువ్వుల వుండలు బెల్లంపాకంతో కట్టినవి. నువ్వుపప్పు వేసి చేసినవి కళ్ళకు బలము.
- భోజనానికి ముందు కొద్దిగ నెయ్యిపుచ్చుకుంటే నేత్రాలకు చలవ.
- నీలాంజనము క్రమముగా భస్మముచేసినది కళ్ళకు బలము.
- పగడపుతీగ (గువ్వగుత్తి) సుగంధద్రవ్యములు దీని కషాయము కళ్ళకు బలము.
- పాలపండ్లు నేత్రములకు బలము. (వేపకాయలవలె తీపి, జిగట, విరుగుడు) ఉప్పు, వాము.

- పెద్దజీలకర్ర ఆకు కషాయము కళ్ళకు బలము.
- మల్లెపువ్వులు, ముల్లంగిదుంప, సోపు, లవంగాలు కళ్ళకు బలము.
- మేకనెయ్యి కళ్ళకు మేలుచేయును.
- ముత్యముల భస్మము1,2 గ్రా॥ కళ్ళకు బలము. వికారమునకు తేనె, నెయ్యి, కలకండ.
- మనుబాల వేరుగాని, ఆకుగాని మెత్తగానూరి కట్టిన కంటికి మేలు.
- జాజికాయ పచ్చిదానిరసం నీళ్ళలోకలిపి కళ్ళలో వేసిన నేత్రరోగాలు పోవును. కంటిచుట్టు పట్టువేసిన కళ్ళకు బలము. నీళ్లతోనూరి రసంవేసిన నొప్పి హరించును.
- వాము వెచ్చచేసి (రసం) పుచ్చుకున్న నేత్రాలకు బలం.
- సంపెంగ ఆకులమీద కత్తితో కోసి, నీటిలోనానబెట్టి, ఆ నీరు కళ్ళకు కాంతి, బలం.
- సోపు ఆకురసం కళ్ళలోవేసిన నేత్రవ్యాధులు హరించును.
- స్వర్ణజీవంతి కషాయం లేక చూర్ణం కళ్ళకు మేలుచేయును.
- సునాముఖి ద్రాక్షపండుతో తీసుకొనిన కళ్లకు తేజస్సు.
- మారేడు ఆకు కళ్ళకుకట్టిన నేత్రరోగాలు నిమ్మళించును.

## నోటిలో అగు పొక్కులు, పుండ్లు

- అడవిద్రాక్ష ఆకును నీళ్ళలోకాచి, ఆ నీళ్ళు పుక్కిలించిన గొంతుక నోటిలో అయ్యే పొక్కులు తగ్గును.
- అల్లము, బెల్లము సమముగా కలిపి తినిన గొంతుక బొంగురు, నోటిలో పొక్కులు ఊడడము తగ్గును. అల్లము మురబ్బా కూడా మంచిది. అల్లము నిమ్మపళ్ళరసం సైంధవలవణంలో ఊరవేసి తినిన నోటిరోగం పోవును.
- ఇంగువ ఆహారములోవాడి పుచ్చుకొనిన నోటిలో రోగాలు పోవును.



- ఉప్పుద్రావకము నీటితో 6 ఔన్సులకు 30 చుక్కలు కలిపి పుక్కిలించిన గొంతుకపుండు వగైరా తగ్గును.
- కాచు నీళ్ళు పుక్కిలించిన నోటివ్యాధులు పోవును.
- ఖర్జూర, కొబ్బరి, ఈతపువ్వులలో దేనినైనా రసంతీసి పుక్కిలించిన పుండుపూత తగ్గును.
- గోరింత ఆకుల కషాయము పుక్కిలించిన నోటిపుండు, పూత నయమగును.
- భేదనాగింజల కషాయం తేలికగా తీసి వాడిన నోటిపూత, పొక్కులు తగ్గును.
- ఎండుమిరపకాయలు 40గ్రా॥, ఉప్పు 15గ్రా॥ నూరి ముద్దచేసి పావుశేరు వేడినీళ్లలో కలిపి చల్లారిన తర్వాత 5గ్రా॥ సిరకాకలిపి పుక్కిలించిన అంగిలిలోని పుండ్లను శుభ్రపరచి మాన్పును.

## నొప్పిని పోగొట్టునవి

- కుంకుమపువ్వు నొప్పిని పోగొట్టును.
- కురాసాని ఓమము కండ్లవ్రణములు, యోని, మూత్రసంచులలోని నొప్పి, దగ్గు, వగర్పు, వెర్రి, విచారపిచ్చి పోగొట్టును.
- గోరింత కషాయం కాలినపుండ్లు వేడినీళ్లపుండ్లు, ఆకునూరి కణతలకు పట్టువేసిన తలనొప్పి, ఆకునూరి కట్టిన వ్రణములు, ఆకుల కషాయం కాలినపుండ్లమంట, పోటు నివర్తించును. ఆకుచూర్ణంలో సమముగ నీళ్ళు కలిపి ఉడికించి కట్టిన మేహవాత నొప్పులు తగ్గును. పువ్వుల కషాయం, తైలము స్వల్పగాయముల పోగొట్టును. ఆకు నూరి వాపు, నొప్పిగలచోట కట్టిన తగ్గును.
- గొర్రెజిడ్డాకు ఆముదముతోగాని, బెల్లముతోగాని నూరి కట్టిన వాపు నొప్పులు మానును.

- చింతాకును బియ్యపుకడుగు లేక కలిలోవేసి కాచి, వేడిగానున్నపుడు ఆ ఆకును గుడ్డలో వేసి కాచిపెట్టిన కవుకు దెబ్బ, గాయము, నొప్పి నణచును.
- చామంతిపుష్ప చూర్ణము లేక కషాయము నొప్పిని శమింపచేయుటకు పిచికారీచేయనగును. స్త్రీల విరహము, అజీర్తిశూల పోగొట్టును.
- తూటి ఆకు ఆముదముతో నూరి కట్టిన వాపులు, నొప్పులు పోవును.
- జిల్లేడుపాలు ఉప్పుతో గలిపి పంటిలో పెట్టిన పంటినొప్పి, ఇరుకు నొప్పులు తగ్గును. వాత, ఇతరనొప్పులున్న చోట పూసిన తగ్గును. ఎండించిన పాలజిగురు నీటిపైవేసి ఇచ్చిన పురాణవాత, మేహవాత నొప్పులు పోవును. వికారానికి విరుగుడు చింతాకురసం, కలకండ పానకం వాంతికి ఆముదము.
- జాజికాయ, సర్వికాయ నూరిపెట్టిన పిప్పిపన్ను నొప్పి పోవును. నీటితో అరగదీసి పట్టువేసిన తలనొప్పి హరించును. నీళ్లతో నూరి ఆ రసం పోసిన చెవినొప్పి, కీళ్లనొప్పి పోవును.
- టర్పన్‌టైను తైలము 3రకాలు (లోనకుపుచ్చుకునేది, పైన రాయునది, కిరసనాయిలు ముద్ద కర్పూరం కలిపి రంగులలో వాడునది) లోనకు పుచ్చుకునేది కీళ్ళనొప్పులు, వాతనొప్పులు, నరముల సంబంధపోట్లు, నొప్పులు పోగొట్టును.
- నీరువావిలి (సిరివావిలి– నీళ్ల ఒడ్డున ఇసుకనేలలో చిన్నచెట్టు, ఆకు సువాసన) లేత చిగుళ్ళ ఆకును ఆముదములో వెచ్చచేసి కట్టిన, కాపడము పెట్టిన వాత, మేహవాత, ఇతరనొప్పులు, వృషణముల పోటు తగ్గును.
- నల్లమందు చెట్టుకాయను (పోస్టుకాయ) నీళ్ళలోవేసి, మరగనిచ్చి మేడినీళ్ళలో బట్టగాని, ఫ్లానలుగుడ్డగాని ముంచి నీళ్ళుపిండి ఆ గుడ్డతో ఒత్తడము చేసిన కవుకు దెబ్బలు, గడ్డపలుగురుపు, చిగుళ్ళవాపు నొప్పులు హరించును.
- నీటిపిప్పలి (బొక్కెన ఆకు) రసం, కషాయం, కడుపునొప్పి, ఆముదముతో వెచ్చచేసి కట్టిన వాతనొప్పులు, కవుకునొప్పులు, వాపుతో కూడిన ఇతర నొప్పులు పోవును.



- ఎండుమిరపకాయలలోని గింజలను 5 గ్రా॥లు నుండి 10 గ్రా॥లు నోటిలో వేసుకొని నీళ్ళతో మ్రింగిన శూలలు వెంటనే నిమ్మళించును.
- మార్చిమార్చివచ్చు కీళ్ళవాతమునందు ఉప్పును వేయించి కాపడము పెట్టిన వాపునొప్పి శమించును.
- ఖర్జూరపుకాయ, మంగచెట్టు మానుచెక్క నూరి పట్టు వేసిన ఎముకల నొప్పి హరించును.
- మొమ్మయి కాలి–చేతుల వేళ్ళలోపుట్టి నిలిచియుండు నొప్పులు పోగొట్టును.
- వెల్లుల్లి నడుము క్రిందభాగములోని నొప్పిని హరించును.
- కత్తిమందుచెట్టు, గుగ్గిలము పాతనొప్పులను హరించును. బొమ్మ జెముడు పాలు పైన పూయవచ్చు. కాని ఆ పాలలో నూనె పోసి కాచి నొప్పులకు మర్ధనచేయవచ్చు.

## నోటిదుర్గంధము

- ఆహారము తిన్న తర్వాత సోపు తినిన దుర్గంధము పోవును.
- గజనిమ్మకాయ నోటిని శుభ్రపరచును.
- జావ లేక గంజిలో బొగ్గుచూర్ణము కొద్దిగ కలిపి త్రాగించిన నోటి దుర్గంధము పోవును.
- జాపత్రి నోటికి సుగంధము.
- కారడ్, పుదీన, యాలుకలు వాడిన దుర్గంధము పోవును.
- తేయాకు పరమితంగా వాడిన గుణము.
- తమలపాకులు నోటి జిగటను పోగొట్టును.
- దాల్చినచెక్క దుర్వాసన పోగొట్టును.
- నేలతంగేడు సమూలం నీడన ఎండించి, చూర్ణించి ఖర్జూరకాయతో పుచ్చుకొనిన దుర్గంధము పోగొట్టును.

- కొబ్బరిపాలు పెద్దచెంచా పుచ్చుకొనిన నోటిదుర్గంధము పోవును.
- మునగ ఆకుకూర నోటిదుర్వాసన పోగొట్టును.
- మామిడిపుల్లతో రోజూ పళ్ళుతోమిన నోటిదుర్గంధము పోవును.
- యాపిల్ వాడిన నోటి దుర్గంధం తగ్గును.
- లవంగనూనె నోటికి సువాసన కలిగించును.
- రూమిమస్తక వేడినీళ్లతో తినిన నోటి దుర్గంధము పోగొట్టును.
- సునాముఖి జాజికాయతో పుచ్చుకొనిన దుర్గంధమును హరించును.
- పచ్చి వక్క నోటి కంపును శమింపచేయును.

## నోటిపూత

- ఈతమొవ్వ నమిలి పుక్కిటి పట్టిన నోటిపూత పోవును.
- యాలుకలు తులం, పోకచెక్క తులం కచ్చాపచ్చిగా నలగగొట్టి మూకుడులో వేసి మాడ్చి దానిని చూర్ణించి, ఆ భస్మాన్ని నాలుకపై రాసుకొనిన పొక్కులు తగ్గిపోయి కారంగా ఉన్న వాటినిగూడ తినగలుగుదురు.
- కానుగపుల్లతో రోజూ పళ్ళుతోముకొనిన నోటిపూత తగ్గును.
- కొబ్బరి, ఖర్జూర, ఈతపువ్వుల రసం పుచ్చుకొనిన నోటిపూత తగ్గును.
- కొతిమేర ఆకు నీటిలో ఉడికించి పుక్కిలిపట్టిన నోటిపూత తగ్గును.
- జాజికాయను పాలతో అరగదీసి నాలుకకు పట్టించిన నోటిపూత పోతుంది.
- నల్లతుమ్మచెక్క కషాయములో కవిరిగాని పటికగాని కలిపి పుక్కిలిపట్టిన దంతరోగములు, చిగుళ్ళనొప్పులు నోటిపూత నివారించును.
- నాలుకకు గ్లిసరిన్ రాసిన తగ్గును.
- నేరేడుచెక్క లేక మామిడి ఆకు, నల్లతుమ్మచెక్క వీని కషాయం ఏదైనా పటికనీరు కలిపి పుక్కిలించిన పోవును.



- నువ్వులను పాలతో నూరి నోటిలో కాసేపుంచి తర్వాత ఉమ్మివేసిన నోటిపూత తగ్గును.
- సుగంధపాల వేరును నేతితో వేయించి, ఎండించి, చూర్ణించి తేనె కలిపి నాకించిన బిడ్డల నోటిపూత, పుండు నయమగును.
- నీలి లేతాకుల కాడల రసములో తేనెకలిపి పూసిన బిడ్డల నోటి పూత హరించును.
- దీని కాడల కషాయము పుక్కిలించిన నోటియొక్క రసపట్టును విడుచును.

## విస్రాణ (నీరసము)

- అగరు నీరసము పోగొట్టును.
- అగిశపువ్వుల కూర నీరసము పోగొట్టును.
- ఉస్తికాయలు (ఉచ్చింత) పండుతినిన నీరసము పోగొట్టును. (ఎరుపు) ఉస్తి లేత ఆకుకూర నీరసము, అరుచి పోగొట్టును.
- ఓమము (వాము) నిస్త్రాణ శోషను పోగొట్టును.
- కామంచిపూరి ఆకు తేలిక కషాయము నీరసము పోగొట్టును.
- కొళంబు వేరు తేలిక కషాయము, చూర్ణము నీరసము పోగొట్టును.
- గంధకచోర చూర్ణము 3 చిన్నాల ఎత్తు నీరసము పోగొట్టును.
- ద్రాక్షపండు, పటికపంచదార, లవంగాలు నీరసము పోగొట్టును.
- గచ్చకాయలోని పప్పు చూర్ణము ఒక వంతు, మిరియాల చూర్ణము ఒక వంతు కలిపి గాజుకార్కుగల సీసాలో భద్రపరచి 4గ్రా॥లు పుచ్చుకొనిన నీరసము హరించును.
- జీలకర్ర దోరగా వేయించి, సగము పచ్చిది చూర్ణించి సమముగ పంచదార కలిపి ఆవునేతితో రోజుకు రెండుపూటలు గచ్చకాయంత చొ॥న 10-15 రోజులు పుచ్చుకొనిన నీరసము తగ్గును.

- తాడికాయ పై బెరడు, పెచ్చుల కషాయము లేక పై బెరడు కాల్చి చూర్ణించి వాడిన నీరసము పోవును.
- మయూరశిఖి (విసనకర్ర చెట్టు) నానబెట్టిన కషాయము నీరసము పోగొట్టును.
- పులిచెంచలి (పులిచింత) కషాయము నీరసము పోగొట్టును.
- చాదరాశికూర తేలిక కషాయముగాని, వండినకూర భుజించినా నీరసము పోవును.

## పడిశము

- అడవిద్రాక్ష పొగబట్టిన పడిశభారము తగ్గును.
- అమ్రూద్ (జామ) పండు, ఇంగువ పడిశమును హరించును.
- వాము పొగబుచ్చుకొనిన పడిశభారము నణచును.
- కృష్ణతులసి ఆకురసము 1ఔన్సు పడిశభారము నణచును.
- చిరువేరు ఆకు కషాయము లేక కోడిగ్రుడ్డు పడిశము తగ్గించును.
- పసుపు పొగపట్టినను, పసుపుగుండవేసి ఆవిరిపట్టినను తగ్గును.
- యూకలిప్టస్ అయిలు పడిశభారము తగ్గించును.
- వేపనూనె కొద్దిగ పుచ్చుకున్న జలుబు, రొంప తగ్గును.
- సాంబ్రాణిపువ్వు నశ్యముచేసి వాడిన పడిశము పోతుంది.

## డొక్కలో నొప్పి

- నరమామిడి మానుచెక్కను మేక లేక ఆవుపాలతో నూరి పట్టువేసిన వాతనొప్పులు, డొక్క-పక్క నొప్పులు నివృత్తించును.
- నీలిచెట్టు ఆకుచూర్ణము తేనెతో యిచ్చిన పక్క శూల, కార్జపు పుండు మానును.



- వస పచ్చివేరు రసము కడుపునొప్పి, పక్క నొప్పి అణచును.
- సోపు పక్కటెముకలలోని నొప్పిని పోగొట్టును.

## పిప్పి పన్ను

- అక్కలకర్ర నూరి పిప్పిపన్నుపై పెట్టిన నొప్పి తగ్గును.
- ఉమ్మెత్త గింజలను నూరి పిప్పి పన్నుపై పెట్టిన బాధ తగ్గి మరల రాదు.
- అడ్డసరం ఆకులరసంగాని, కషాయంగాని పుక్కిలించి, ఉమ్మివేస్తుంటే తీపులు పోవును.
- ఎర్ర ఆవాల చూర్ణం, ఉప్పు కలిపి తోమిన దంతాలలోని పురుగులు చచ్చును.
- కొడిశపాల ఆకు నమలిన నొప్పి తగ్గును.
- అణిగితప్పిడి (చెప్పుతట్టాకు) వేరు పిప్పిపన్నుపై పెట్టిన నొప్పి పోతుంది.
- దిరిశనచెట్టు చెక్క చూర్ణించి పండ్లుతోమిన పిప్పి, వాపు, రక్తము మొ॥ రోగాలుండవు.
- జాజికాయ, సర్పికాయ నూరి పన్నుపై ఉంచిన నొప్పి పోతుంది.
- తులసివేరు పిప్పిపన్నుపై పెట్టిన నొప్పి పోతుంది.
- నీలిఆకును నలిపి రసంపిండి పిప్పిపన్నుపై ఉంచి పంటితోనొక్కి ఉంచిన నొప్పి పోవును.
- వసపొడి చిటికెడు, ముద్దకర్పూరం చిటికెడు దూదిలోచుట్టి పంటిపై పెట్టాలి.
- పత్తిగింజలు కాల్చిన మసితో పళ్ళుతోమిన క్రిములు చచ్చి పడిపోవును.
- మునగవేరు పట్టా మెత్తగానూరి కొద్దిగ పిప్పిపన్ను రంధ్రములో పెట్టిన బాధ తగ్గును.

- దాల్చిన అరకు నీలి ఆకు రసంలో కలిపి దూదితడిపి పంటిపై పెట్టిన పురుగు చచ్చును.
- తెల్లగా కాల్చిన ఊక ఒక వంతు, హారతి కర్పూరము 1/8వంతు మెత్తగా నూరినది రెండూ కలిపి పళ్ళుతోమిన దంతరోగాలు తగ్గి, దృఢంగా ఉండును.
- లవంగనూనెలో దూదిముంచి పిప్పిపన్నుపై పెట్టిన నొప్పి పోవును.
- వాకుడుకాయ గింజల పొగబట్టిన పురుగులు బయటకువచ్చును.
- మూర్గొండ వేరుతో దంతధావన చేసిన పంటినొప్పులు తగ్గును.
- మర్రిపాలు పిప్పిపంటిపై 2 చుక్కలు వేస్తే పురుగులురాలి బాధ తగ్గును.
- లవంగ చూర్ణం పిప్పిపంటిపై అద్దితే పురుగులు బయటపడి నొప్పి తగ్గును.
- ఇంగువ నల్లమందుతో నలిపి పిప్పిపంటిలో పెట్టినను, రెండింటిని నీళ్ళలో కలిపి రంధ్రములో పోసినను నొప్పి నిమ్మళించును.
- కాసిని విత్తులు నీటితో నూరిన రసము పుక్కిలించిన పండ్లనొప్పి హరించును.
- కొతిమీర కషాయము పుక్కిలించిన పంటినొప్పి తగ్గును.
- నల్లఉమ్మెత్త విత్తునునూరి పిప్పిపంటిలో పెట్టిన నొప్పి పోవును.
- జామచెట్టు ఆకుల కషాయము పుక్కిలించిన పళ్ళనొప్పులు తగ్గును.
- ముక్కుతుమ్మిడితీగ ఆకు మెత్తగా నూరి ఉడికించి దవడకు పట్టు వేసిన పన్నుపోటు, దవడవాపు పోవును.
- పుల్లబచ్చలి ఆకు నమిలి ఉమ్మివేసిన పళ్ళనొప్పులు మానును. పళ్ళు గట్టిపడును.
- బాదంకాయల పెచ్చుతో కాల్చిన మసితో పండ్లుతోమిన పండ్ల నొప్పి తగ్గును.



## పరిణామ శూల

- ఉప్పు 2గ్రా॥లు రెండుచెంచాల నేతిలో వేడిచేసి మొదటిముద్దగా సేవిస్తే శూల తగ్గును.
- ఉత్తరేణి విత్తులను బియ్యం, పాలతోవండి పుచ్చుకొనిన పరిణామ శూల తగ్గును.
- ఉసిరికాయ రసం 80తు॥ కళాయిపాత్రలోపోసి వాయువిడంగాల చూర్ణము 20తు॥, చిత్రమూలం చూర్ణం 20తు॥, తుంగముస్తల చూర్ణం 5తు॥ కలిపి పొయ్యిమీద పెట్టి సన్ననిసెగపై వండాలి. కొంతసేపైన తర్వాత కళాయిపాత్రదింపి దానిలోని ఔషధం బఠానిగింజంత మాత్రలు చేసి రోజూ ఉదయం 2, సాయంత్రం 2 మాత్రలు సేవిస్తే శూల, త్రేపులు పోవును.
- ఇంగువ మంచిది గురివిందగింజంత ద్రాక్షలో పెట్టి మ్రింగిన శూల తగ్గును.
- కరక్కాయ, లోహభస్మము, శొంఠి వీనిని సమభాగంగా చూర్ణించి తేనె, నెయ్యి అనుపానంగా సేవించిన శూల తగ్గును.
- క్షీరాన్నం తింటుంటే పరిణామశూల తగ్గును.
- తియ్యనిమజ్జిగ 1,2 గ్రా॥లు తరచుగా సేవిస్తుంటే కడుపులోని మంట, అగ్నిమాంద్యం, అరుచి, పుల్లనిత్రేపులు, పైత్యవమనం, పైత్యశూల, అజీర్ణి, పరిణామశూల హరించును.
- ప్రథమముద్దలో కొద్దిగ ఉప్పు పుచ్చుకొని భోజనంచేసిన శూలతగ్గును.
- వాసెనమీద వండిన మినప కుడుములు శూలను హరించును.
- ములువెంపలి వేరును ఆవుపాలతోనూరి ఆ రసము సేవిస్తే శూల హరించును.
- బెల్లము తులం, ఉసిరిక వరుగు తులం, మండూరభస్మం 3తు॥లు

కలిపినూరి పూటకు 1/4 తు॥ చొ॥న సేవిస్తుంటే పరిణామశూల తగ్గును.

- కొబ్బరిచిప్ప కాల్చిన తెల్లబూడిద 1గ్రాము నీటితో సేవిస్తే శూల తగ్గును.

## పక్షవాతము

- అక్కలకర్ర, సన్నరాష్ట్రము, శొంఠి వీని తేలిక కషాయము పక్షవాతం హరించును.
- అంజీరపండు ఎండుది 40 దినాలు పెద్దజీలకర్రతో తినిన మేలు చేయును.
- ఆవాలచూర్ణంలో నీళ్ళుకలిపి పడిపోయిన భాగం మర్దనచేయాలి.
- కానుగచెట్టు మానుబెరడు ఆముదముతో కాచి కాళ్ళు - చేతులకు మర్దన చేయాలి.
- కటుకరోహిణి (నల్లది) చూర్ణము 5గ్రా॥ వాడిన నివృత్తి అగును.
- కసిందచెట్టు రసమును వెన్నతోగలిపి మర్దనచేయాలి.
- కత్తిమందుచెట్టు (బొమ్మజెముడు) పచ్చిపాలలో నూనెపోసి కాచి మర్దించాలి.
- కామంచి ఆకు పసరు 3తు॥, నల్లమందు 1/4 తు॥ కలిపి నూరి ఆ మిశ్రమాన్ని పట్టువేసుకుంటే వంకరపోయిన మూతి సరిఅగును.
- కాజపుట్ తైలము కొబ్బరినూనె, నువ్వులనూనె లేక బాదంనూనెలో కలిపి మర్దించాలి.
- కుసుంబ (కుసుమ) విత్తుల తైలము మర్దించిన తగ్గును.
- కృష్ణాగరు (కావీఅగరు) పక్షవాతమును హరించును.
- కారుమునగచెట్టు వేరుచెక్క మెత్తగానూరి నూనెలో కలిపి పూసిన తగ్గును.
- కొండకసిందచెట్టు ఆకురసం, ఆవువెన్న, కొద్దిగ గోరోజనము కలిపి రాగిపాత్ర లేక రాగిచెంబుతో మర్దనచేసిన పక్షవాతంవలన మూతి వంకరపోయిన, కాలు-చెయ్యి పట్టులేకపోయినదానికి బాగా పనిచేయును. నరములకు బలము.



- గచ్చపప్పుతో తీసిన నూనె పూసిన పక్షవాతం తగ్గును.
- జాజికాయ నీటితో గంధంతీసిగాని, నూరిగాని పట్టువేస్తే పక్షవాతం తగ్గును.
- జిల్లేడు ఆకులకు ఆముదము రాసి వెచ్చచేసి కట్టిన నొప్పులు తగ్గును.
- పక్షవాతము వచ్చిన వెంటనే గిద్ద తేనె 2,3 పర్యాయములు త్రాగిన పక్షవాతం పోవును.
- పిప్పళ్ళు కొద్దిగ వెచ్చచేసి 2తు॥ తీసుకొనిన వాతం హరించును.
- పెద్దదూలగొండి విత్తులు, వేరు కషాయము పాలలో 1-2 గ్రా॥లు వేసి త్రాగిన తగ్గును.
- మునగవేరు ఆవాలతోనూరి పట్టువేసిన తగ్గును.
- ముషిణిగింజల తైలములో ఆముదముకలిపి కాచి మర్దనచేసిన చచ్చువాతం పోవును.
- మూర్కొండ వేరుచెక్క నూరి చిల్లగింజంత ముద్ద రెండుపూటలు 2తు॥ తేనెతో పుచ్చుకొంటే పక్షవాతం హరించును.
- వేయించిన ఇంగువ 5-10 గ్రా॥లు తేనెతో రోజు రెండు పూటలు సేవించిన తగ్గును.
- నేలఆనబచెట్టు (చిన్న తీగ పుట్టలమీదలేచును) దీని వేరు సమూల కషాయము 2తు॥ యిచ్చిన ధనుర్వాతము, పక్షవాతము, మహావాతములు హరించును.
- మిరపకాయలు ఆముదములోగాని, నేతిలోగాని వేయించి నూరి పాలస్త్రీచేసి పట్టువేసిన లేక మిరపకాయల చూర్ణము ఆముదముతో కలిపి మర్దనచేసిన పక్షవాతము నివృత్తించును.
- ఖర్జూరకాయ పక్షవాతమునకు మేలుచేయును.

## పాలుపడునవి

- అతిమధుర చూర్ణం పాలలోగలిపి పుచ్చుకొనిన స్త్రీలకు పాలు వృద్ధి అగును.
- అనుములు కట్టు లేక పప్పు ఉడుకబెట్టి తినిన స్త్రీలకు పాలుపడును.
- ఆకుపత్రి (ముద్దదాల్చిన) చూర్ణం 2 చిన్నాలు తీసుకొనిన స్త్రీలకు పాలుపడును.
- ఆవుపాలు, ఓమము, వాముపాటరు పాలుబడచేయును. పిల్లలకు ఆరోగ్యము.
- కదంబము (కమిడి, కనిక – పెద్దది, పువ్వులు బంతులుగాను, కాయలు ఈతకాయలవలె ఉండును) దీని చెక్కరసము స్త్రీలకు పాలు వృద్ధి చేయును.
- కసినివిత్తుల రసము పాలుపడచేయును.
- కర్బూజపండు తింటుంటే పాలుపడును.
- కోలపాలకూర తింటుంటే పాలుపడును.
- గోధుమపూరి నేతిలో వేయించి, పాలలో నానబెట్టి తింటే బాలింతలకు పాలుపడును.
- చేపలను నిప్పులమీద వేసి కాల్చినవాటిని తినిన పాలువృద్ధి అగును.
- చిట్టాముదపు ఆకులకు ఆముదము చమిరి వెచ్చచేసి స్త్రీల చన్నులపై వేసి 12గం॥ ఉంచిన తప్పక పాలచేపు వచ్చును.
- చెఱకు వేళ్ళు కాంజినముతో కాచి ఇచ్చిన పాలుపడును.
- జీలకర్ర చూర్ణము, పంచదార సమభాగాలుగ కలిపి 2 చిన్నాలు తీసుకొనిన పాలుపడును. కాని ఎక్కువగా వాడరాదు.
- తెలగపిండి కూరలలోవాడి భోజనములో తినిన పాలుపడును.
- తుంగముస్తల దుంపలను నీళ్ళతోనూరి స్తనములకు పట్టించిన పాలు వృద్ధి అగును.



- పతిగింజలను పాలలోవేసి కాచి ఆ పాలు ఇచ్చిన స్త్రీలకు పాలు పడును.
- బొప్పాయిపండు తినిన పాలుపడును.
- పిల్లితీగల దుంపచూర్ణం పంచదారతో కలిపి తినిన పాలుబడును.
- దుందిలపు వేరు చూర్ణం ఆవునేతితో కలిపి 10గ్రా॥ ఇచ్చిన పాలుబడును. లేత కాయలకూర పథ్యముగా వాడవలెను.
- టేకుగుమ్ముడువేరు చూర్ణం, యష్టిమధుక చూర్ణం కలిపి తేనె - పంచదారతో గాని ఇచ్చిన స్త్రీలకు పాలు వృద్ధియగును.
- ముచుకుంద (లోలుగ) చెక్క చూర్ణం ఆవుపాలలోవేసి 5గ్రా॥ పుచ్చుకొనిన పాలుపడును. అధికంగా తినిన వాంతి అగును.
- మునగ లేత ఆకుకూర ప్రసవానంతరం ఇచ్చిన స్త్రీలలో పాలు వృద్ధి అగును.
- విప్పవిత్తుల చూర్ణం బాలింతలకు చనుబాలు వృద్ధి అగును.
- క్షీరకాకోళి దుంప తినిన పాలు వృద్ధి అగును.
- ఆవుపాలలో బియ్యమువేసి వండి పటికబెల్లము కలుపుకొని తినిన పాలు వృద్ధి అగును.

## పాండురోగము

- అల్లము, నిమ్మరసము సైంధవలవణముతో ఊరవేయబడినది పాండును పోగొట్టును.
- ఉసిరిక పండ్లరసముతో తీసినది (సారాయివలె తీసినది) పాండును హరించును.
- ఎర్రావడచెట్టు వేరు, ఆకు కషాయము పాండును హరించును.
- ఎలుకచెవికూర, సేమాలము నూరిన ముద్ద తీసుకొనిన తగ్గును.
- కచ్చూరాల కషాయము పాండురోగాన్ని హరిస్తుంది.

- కాకరాకు రసము 1తులం తీసుకుంటుంటే తగ్గును.
- కర్పూరశిలాజిత్తు భస్మము 1 చిన్నము తీసుకొనిన తగ్గును.
- కామంచి చెట్టు ఆకుకూర తినిన పాండుపోవును.
- కర్జూరపండు, ఉసిరికాయ, చనుబాలు, గోమూత్రము, వేపనూనె పుదీన ఇవి పాండురోగాన్ని పోగొట్టును.
- కాయఫలచెట్టు చెక్క (జాపత్రివలె, జాజికాయవలె ఉంటుంది) చూర్ణము, కషాయము పాండును తగ్గించును.
- కొంకిపిసినిచెట్టు ఆకురసము పాండురోగాన్ని హరించును.
- గుంటకలగర ఆకుకూర తింటుంటే పాండు హరించును.
- దుష్టపుతీగ (ఏటా లేచెడి తీగ, కాయలు ముళ్ళుగలిగి ఉండును) సమూల కషాయము, 2తు॥ నూనెలో తులం ఆకురసము కలిపి ఒక మోతాదు చొ॥న 5–7 రోజులు ఉదయంపూట తీసుకొనిన పాండు హరించును.
- జిల్లేడుకాయల చూర్ణం 10గ్రా॥, మిరియాలు 12 కలిసి చూర్ణించి ఇచ్చిన పాండు నివృత్తించును. రెండుపూటలు తీసుకోవాలి. ప్రతిరోజూ అర్ధశేరు పాలవిరుగుడు నీటిలో నల్లఉప్పు 1–1/4 తులం కలిపి ఇవ్వాలి. విరుగుడు కలకండపానకము, నీళ్ళతోనూరి తీసిన చింతాకు రసము, తెల్లజిల్లేడు శ్రేష్ఠము.
- సొరకాయ ఆకుల కషాయము పాండురోగమును హరించును.
- గురజకాయ కూర పాండువును హరించును.
- గుమ్మడుచెట్టు వేరుచెక్క, చెట్టుచెక్క కషాయము పాండువును హరించును.
- తెల్లగలిజేరు ముదురువేళ్ళను పాలావిరిమీద వండి చూర్ణముచేసి ప్రాతఃకాలము బెల్లము, నెయ్యి కలుపుకొని తినిన పాండువు తగ్గును.
- తిప్పతీగ ఆకులకూర పాండువును హరించును.



- దొండతీగ (చేదుదొండ) ఆకురసము పాండువును హరించును.
- ద్రాక్షాసవము పాండురోగమును పోగొట్టును.
- బూడిదగుమ్మడికాయ పాండురోగమును పోగొట్టును.
- మంగచెట్టు వేరు, చెక్క చూర్ణము పాండువును హరించును.

## పాలుహరించునవి

- తమలపాకులు వెచ్చచేసి రొమ్ములకు కట్టిన పాలు హరించును.
- వేపాకునూరి రొమ్ములకు పూసిన, ఆకు రొమ్ములకు కట్టిన పాలు హరించును.
- మల్లెపూలు వట్టివిగాని, నలుగగొట్టినవిగాని చన్నులపైవేసి కట్టిన పాలు చేపురాదు.
- నల్లఉమ్మెత్త ఆకు నూరిగాని, ఆకులుగాని చన్నులపైవేసి కట్టిన పాలు హరించును.
- నల్లఉమ్మెత్త ఆకులకు ఆముదంరాసి వెచ్చచేసినవిగాని, ఆముదం కాచి అందులో ఆకులువేసి వడిలించినవిగాని, ఆముదముకలిపి నూరి ఉడికించిగాని కట్టుకట్టిన చనుకుదురు హరించును.

## పార్శ్వపు నొప్పి

- అక్కలకర్ర గంధముతీసి నొప్పిగలచోట పూసిన పార్శ్వపునొప్పి హరించును.
- ఇంగువను నీళ్ళలో కలిపి పార్శ్వపునొప్పిగలవైపు ముక్కులో పోసిన నొప్పి తగ్గును.
- ఆవుపెరుగుతో పరగడుపున అన్నము తింటే 3 రోజులలో నొప్పి తగ్గును.
- కుంకుడుకాయ పై పెచ్చు తీసి దానిని కొంచెం నీళ్ళలోవేసి, నురుగు వచ్చేవరకు పెచ్చునుపిసికి, వడగట్టి, కాచి గోరువెచ్చగనున్నపుడు ఆ నీటిని 1–2 చుక్కలు ముక్కులో వేసిన పార్శ్వపునొప్పి తగ్గును.

- అల్లపురసం కొద్దిగ, కుంకుమపువ్వు కొద్దిగ మిశ్రమంచేసి దూదిమంచి ఏ వైపు తలనొప్పివుంటే ఆ ముక్కులో 3-4చుక్కలు వేసి పీల్చిన పార్శ్వపు నొప్పి 3 రోజులలో తగ్గును.
- చిన్నగొలిమిడి ఆకుపసరు 1/4 చెంచా లేక వామిటాకు పసరు 1/4 చెంచా లేక కసిందాకు పసరు 1/2 చెంచా, 2గింజల మిరియాల గంధం, శనగగింజంత ఇంగువ గంధర, చిన్న వుల్లిరసం 1/4 చెంచా మొత్తము నూరి నొప్పిగల చోట పట్టువేసిన హరించగలదు.
- రత్నపురుష (నేలకొబ్బరి) ఆకులు, కాడలు కొబ్బరినూనెలోగాని, మంచినూనెలోగాని వేసి కాచి, చల్లార్చిన తైలాన్ని తలకు మర్దన చేసిన శరీరము వేడిచేయదు. తలనొప్పి, పార్శ్వపునొప్పి, రక్తపోటుగలవారికి ఈ తైలం అరికాళ్ళకురాస్తే సుఖంగా నిద్రవస్తుంది. వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది.
- ప్రతినిత్యము ఉదయం 1తు॥ ఆవునెయ్యి 1తు॥ పటికబెల్లం పొడి కలుపుకొని వరుసగా 3 రోజులు సేవిస్తే పార్శ్వపునొప్పి తగ్గును. దీనితో బాటు వెచ్చని ఆవునెయ్యి రెండుముక్కులలో వేస్తే పార్శ్వపు నొప్పి 7 రోజులలో హరించగలదు.
- యవక్షారం 5గ్రా॥ తీసుకొని 10గ్రా॥ నెయ్యిలో కలిపి పూటకు మోతాదు చొ॥న రోజూ రెండుపూటలు సేవించిన పార్శ్వపునొప్పి తగ్గును.

## పీనస రోగము

- అల్లము జలుబు చేసెడు పదార్థమువల్ల కలిగే జబ్బును తీసివేయును. కడుపులోని చెడుపదార్థముల తీసివేయును. క్రిములను చంపును.
- కాకిదొండపండ్లు మెత్తగా నూరి, కొబ్బరినూనెకలిపి కాచి ముక్కులో పోసిన దుర్గంధపు పీనస, పుండ్లు మానును.
- కృష్ణతులసి ఆకుల చూర్ణం పీల్చిన ముక్కులోని పుండు, పీనస మానును.
- గొడ్డుకాకరదుంప చూర్ణంలో కొంచెం కచ్చూరము, ఒక లవంగం చూర్ణము కలిపి నస్యము చేయడమువలన శిరోరోగములు, పీనసరోగములు పోవును.



- నేతితో దోరగా వేయించిన గోధుమపిండిని రోజూ సేవించిన రొంప తగ్గును.
- చంపక లేక సంపెంగ పుష్పములను నూనెలో వేసి కాచి, వడగట్టి ఆ నూనె ముక్కులో రెండుబొట్లు వేసిన పీనస, ముక్కుదిబ్బడ హరించగలదు.
- పెద్దమావేరు విత్తుల తైలము పీనసరోగాన్ని హరించును.
- మంగచెట్టు వేరు లేక మానుచెక్క చూర్ణము లోపలికిచ్చిన పీనస రోగము హరించును.
- శొంఠి ఉప్పునీటిలో 1/2 గంట నాననిచ్చి తర్వాత నిప్పులపై కొద్దిగ కాల్చి, పై పొర గీకివేసి, మెత్తగా నూరి చిన్నం ఎత్తు తేనెతో కలిపి పుచ్చుకొనిన పీనసవ్యాధి హరించును.
- సీమగోరింట విత్తులు తత్వాన్ని మార్చును.

## పుంస్త్వమును హెచ్చించునవి

- అరటిపండు కాకతత్వముగలవారికి పుంస్త్వమును హెచ్చించును.
- అంజూరపండు ప్రమాణంగ, మితంగా తినిన బలము, వీర్యవృద్ధి.
- అక్రోటుపప్పు పుంస్త్వమును హెచ్చించును. వృద్ధులకు సత్తువనిచ్చును. ద్రాక్ష అంజూరలతో తినిన నీరసులకు బలము. పాతకాయలలోని పప్పు తినిన నాలుకపై పొక్కులు పొక్కును. దీనికి విరుగుడు గంగసాల పిండి కలిపిన నిమ్మరసం, ఉప్పు ధానిమ్మ 40 రోజులు పరగడుపున తినాలి.
- ఇప్పపువ్వు 3తు॥ ఆవుపాలు 20తు॥ కలిపి ఇచ్చిన పుంస్త్వము హెచ్చును.
- ఓమము 7సార్లు నిమ్మపండ్ల రసంతో పింగాణిగిన్నెలో మురిచుతూ ఆరబెట్టుతూ, రసం పూర్తిగ పీల్చిన తర్వాత పరగడుపున తినిన పుంస్త్వము హెచ్చును.

✪ గుగ్గిలము ఆవుపాలతో కలుపుకొని సేవిస్తే పుంస్త్వము హెచ్చును.

✪ నేలగుమ్మడి గడ్డలను చూర్ణంచేసి పూటకు 1/2 తులం చొ॥న 1/2కప్పు పాలలో కలుపుకొని పుచ్చుకొనిన వృద్ధాప్యంలోకూడ యువకులుగా ఉంటారు.

✪ రోజూ ముల్లంగిదుంపల కూర తినిన మిక్కిలి సంభోగశక్తి కలుగును. వీర్యము పుట్టించును. లింగానికి బలము చేకూరును.

✪ శనగలు నానబెట్టి తినుట, నానబెట్టిన నీటిలో తేనె కలుపుకొని పుచ్చుకొనుట ఇలా 20దినాలు చేసిన పోయిన పుంస్త్వము తిరిగి వచ్చును. మేహతత్త్వము గలవారే తినాలి. వాతశరీరులకు పనికి రాదు. కాకశరీరులు తినవచ్చు.

✪ కుసుంబా విత్తులనుండి తీసిన తైలము మేఢ్రమునకు పూసిన వీర్యస్తంభన చేయును.

✪ పెన్నేరుదుంప చూర్ణము పుంస్త్వమును ఇచ్చును.

✪ జాపత్రి ఇంద్రియపుష్టి. పుంస్త్వమును ఇచ్చును.

✪ బోడతరము సమూలముయొక్క పసరులో నాల్గవవంతు నువ్వుల నూనెపోసి తైలపక్వముగ కాచి ప్రతి ఉదయం 1/2 తు॥ చొ॥న 41 దినములు పుచ్చుకొనిన పుంస్త్వము మిక్కిలి హెచ్చించును. ఇది పుచ్చుకొను కాలములో పులుసు, మజ్జిగచ మిక్కిలి చల్లని నీరు, మిక్కిలి వేడినీరు, అమితభోజనం, కోపము దుఃఖము, శిరస్నానము మానవలెను. సగముకాచిన నీరు పుచ్చుకోవలెను.

## పుట్టవ్రణము

✪ అన్నభేది (శుద్ధిచేసినది) దాల్చిన, లవంగాల చూర్ణముతో కలిపి ఇచ్చిన సెలలువేసే వ్రణములు హరించును. పూటకు 2గ్రా॥లు నిమ్మకాయ రసంలో నాననిచ్చి, వేడినీళ్ళతో కడిగిన అన్నభేది శుద్ధియగును.

✪ ఇనుపగోలు గింజలు దంచి, నీళ్ళుపోసి గుజ్జుగ ఉడికించి కట్టిన మురికి వ్రణములు, సెలలుగల వ్రణములు హరించును.



✪ కానుగచెట్టు వేరురసము, మంచినూనె సమపాళ్ళు కలిపి అందులో ఔన్సుకు 3గ్రా॥ మైలతుత్తముకలిపి పూసిన చీమువెడలి వ్రణములు తగ్గును.

✪ ఆరెచెక్క పదిపాళ్ళు నీరుపోసి కాచి, రెట్టింపు పటికపంచదార కలిపి సిరప్‌గా త్రాగడంవలన యోనికాన్సరు పోతుంది.

✪ చింతపువ్వు చూర్ణం, గుల్‌కంద కలిపి తీసుకొనిన లివర్ కాన్సరు హరిస్తుంది.

✪ నల్ల తుమ్మచెక్క చూర్ణం నూనెలో కలిపి పూసిన సెలలు వేసెడి వ్రణములు హరించును.

✪ నల్లఉమ్మెత్త పచ్చిఆకు నూరి, ఆవుపేడ లేక గేదె పేడలో కలిపి ఉడికించి కట్టుకట్టిన పుట్టవ్రణములు పగిలి శుభ్రపడును.

✪ పనసచెక్క కషాయము నూనెతో రాసిన వ్రణములు పగులును.

✪ పాషాణము క్రమముగ శుద్ధిచేసినది భస్మము, కట్టు, సింధూరము తగు మోతాదులో ఇచ్చిన కాన్సరు తగ్గును. (గో.గింజలో 1/6 వంతు) విరుగుడు తమలపాకుతీగ, నేరేడు చిగుళ్ళు, కాకరాకుపసరు, వాంతిచేయించుట.

✪ బిళ్ళగన్నేరు ఎరుపు సమూలంగా తీసి కషాయం త్రాగిన హరించును.

✪ విషముష్టి చూర్ణం 1గ్రా॥, పటిక 1గ్రా॥ కలిపి 20గ్రా॥ల పంచదారలోగాని, గ్లూకోజులోగాని రోజుకు 3-4 పర్యాయములు పుచ్చుకోవాలి.

✪ ఆవుపాలు, ఆవుపెరుగు, ఆవునెయ్యి వాడిన రాజయక్ష్మ నివారణ.

## పురాణ జ్వరములు

✪ అగ్నివేంద్రపు చెట్టు (అగ్నిజ్వాల) ఆకు మిరియాలతో నూరి ఇచ్చిన చలిజ్వరం హరించును.

✪ అగ్నివేంద్రపు చెట్టు ఆకును పులుసువేసి వండి అన్నముతో తినిన చలి, మన్యపు జ్వరం హరించును.

✪ ఆవుపాలు, జాపత్రి, కుంకుమపువ్వు జ్వరమును పోగొట్టు లక్షణం గలవి.

- ఏడాకుల పొన్నచెట్టు (ఆకులు పాలుగారును) దీని చెక్క ఆకురసం కషాయము జ్వరములను హరించును.
- గుంటకలగర చిగుళ్ళు 3, మిరియాలు 3 రోజూ ఉదయం తినిన 15 రోజుల్లో రోగం తగ్గును.
- గేదెసుగంధి వేళ్ళరసం, కషాయం 2 తులాల పురాణజ్వరములు పోగొట్టును.
- చిత్రమూలము (ఎర్రది) వేరు రసము, కషాయము జ్వరములను పోగొట్టును.
- పారిజాతపు చెట్టు ఆకురసము, కషాయము పైత్యపురాణ జ్వరములు పోగొట్టును.
- వరగోగు వేరుచెక్క రసం, కషాయము సన్నిపాత సూతికారోగ హరము.

## పులిపిరికాయలు

- పులిచింత ఆకునూరి పులిపిరికాయలపై పెట్టిన అవి రాలిపోవును. ఆకునూరి రసము పూసినను పోవును.
- ఉత్తరేణి సమూల భస్మములో హరిదళమువేసి నూరి, నూనెకలిపి పూసిన పులిపిరికాయలు హరించును.
- జీడిమామిడి గింజల చమురు పూసిన పులిపిరికాయలు హరించును.
- మామిడి ఆకుల మధ్యగల ఈనెలు కాల్చిచేసిన మసి నీటిలోకలిపి అంటించిన కంటిరెప్పల మీద అగు పులిపిరికాయలు హరించును.

## పెట్టుడుమందు

- ఎర్రఊడుగ చెక్కరసం 4 ఔన్సులు, మేకపాలు 4 ఔన్సులు కలిపి త్రాగించిన పడిపోవును.
- కక్కుపాల (కుక్కపాల) వేళ్ళను మెత్తగానూరి పాలల్లో కలిపి ఇచ్చిన వాంతులై పెట్టుడుమందు పడిపోవును. మోతాదు 2 తులాలు.



- వేదుబీర సమూల రసం, కషాయం పెట్టుడుమందును కక్కించును.
- దేవదాళితీగ (డావరడంగి) రసము విషప్రయోగమును హరించును.
- పత్తి ఆకుపసరు అరచేతిలో పోసిన మందుతిన్నవాళ్ళకు గడ్డకడ్తుంది. కాకరాకు పసరుపోసినా అలాగే అవుతుంది. మందులేనివారికి ఏమీ ఉండదు, కనుక గడ్డకట్టినవారికి మందువాడాలి.
- మనుబాలు (వెర్రిపాల, పాలగురుగు, పాలకూర, ఈ తీగ తెల్లని పూలు గలిగి, పాలుండి, వేళ్ళుసన్నగా చీపురుపుల్లవలె గుత్తిగా ఉండును) దీని వేళ్ళను మెత్తగానూరి ఆవుపాలలో కలిపి ఇచ్చిన వాంతులు అయి పెట్టుడుమందు పడిపోవును. మోతాదు 10-15 గ్రాలు సరిపోవును.

## ప్రసవస్త్రీల రక్తము

- ఆగాకరదుంప సమూల కషాయం 4తు॥ గాని, ఆకు ఉడికించినది 1తు॥ గాని తీసుకొనిన ప్రసవస్త్రీల రక్తము, మైల వెడలించును.
- ఇంగువ ప్రసవస్త్రీలకు 10గ్రా వరకు ఇవ్వవచ్చు. ప్రసవ స్త్రీల పిండోత్పత్తి స్థానమునకు మేలుచేయును. దుష్టరక్తాన్ని వెడలించును.
- నల్లఉప్పి చిగుళ్ళు 5, మిరియాలు 5 కలిపి నూరి, 5 మాత్రలు కట్టి ఇచ్చిన బాలింతల మైలరక్తము వెడలును. (ఇది ముండ్లుగల పొద, 2గజాల ఎత్తు పెరుగను)
- ఉలవలు ఉడికించి ఇచ్చిన మైలరక్తము వెడలించును.
- ఏనుగచెవి చేమదుంప (బలురక్కసి) దీనిని బీదలు కరువులో తింటారు. దీని ఆకునకు ఆముదము పూసి, వెచ్చ చేసి ప్రసవ స్త్రీల పొత్తికడుపున కట్టిన మైలవెడలును.
- కుంకుమపువ్వు ప్రసవించిన స్త్రీకి వెంటనే ఇచ్చిన జ్వరము రానీయదు. సత్తువ. మైలవెడలించును.
- గాడిదలద్దె వెచ్చచేసి పొత్తికడుపునకు కట్టిన మైలరక్తము వెడలించును.

దీని రసము 2 తులాలు లోపలికిచ్చిన దుష్టరక్తమును స్రవింపచేయును.

- గుబ్బపులద్దె రసము 3తు॥ ప్రసవమైన వెంటనే త్రాగించిన మైల రక్తము వెడలును.
- చాదరాసిశూర సమూల కషాయం తేలికగాయిచ్చిన (4తు॥లు) మైలరక్తము జారఅగును.
- జాపత్రి చూర్ణం 3 గ్రా॥ యిచ్చిన మైలరక్తం జార అగును.
- నువ్వుల కషాయం 4 తు॥ యిచ్చిన మైలరక్తము జారచేయును.
- పెద్దపల్లేరు వేళ్ళు, ఆకులు, కాయలరసం యిచ్చిన మైలరక్తము జారచేయును.
- పచ్చివెదురు ఆకుల కషాయము మైలరక్తము జారచేయును.
- పిప్పలికట్టె రసము, కషాయము ప్రసవస్త్రీల మైలరక్తము జారచేయును.
- పిప్పలి చూర్ణము 4గ్రా॥ కొద్దిగ వెచ్చచేసి ఇచ్చిన రక్తము జారచేయును.
- నీటిపిప్పలి (బొక్కెన) ఆకులు వెచ్చచేసి తేలిక కషాయముగా చేసి ఇచ్చిన (2 తు॥ మోతాదు) రక్తము జారఅగును.
- Prostoglandin E2 అను మందు స్త్రీల మర్మాయవములో ఉంచిన 12 గంటలలో సుఖప్రసవమగును.

## పేలు హరించునవి

- కొబ్బరిచిప్పలు కాల్చి తీసిన చమురు పూసిన పేలు చచ్చును.
- కచ్చూరాలు, బావంచాలు మెత్తగానూరిన 2తు॥ పొడి, 1/2 కిలో కొబ్బరినూనెలో కలిపి తలకు పట్టించిన పేలు చచ్చును.
- గంజాయి ఆకురసము తలకు పూసిన పేలు హరించును.
- చేదుబాదం నీటితోనూరి తలకు రుద్దిన పేలు చచ్చును.
- జీడి నూనెను తలకు పట్టించిన పేలు చచ్చును.



- మారేడుకాయ మెత్తగానూరి కొబ్బరినూనెలోవేసి తలకురాసిన పేలు చచ్చును.
- మారేడు ఒరుగును గోమూత్రంతో అరగదీసిన గంధమును తలకు రాసిన పేలు హరించును.
- మంగచెట్టు వేరుచెక్క నూరి తలకురుద్దిన పేలు హరించును.
- వెల్లుల్లి రసము తలకురాసిన పేలు హరించును.
- వేపనూనె తలకు పట్టించిన పేలు హరించును.
- నిమ్మరసము, అల్లపురసము కలిపి తలకురుద్దిన పేలు, చుండ్రు పోవును.
- సీమగోరింట వేరు చూర్ణమును ఆవనూనెలోగలిపి వెంట్రుకలకు పూసిన పేలు హరించును.
- సీతాఫలము ఆకుగాని, గింజలో పప్పుగాని నూరి తలకు పట్టించిన పేలు చచ్చును.
- వాయువిడంగములు, శిలాజిత్తు, గంధకము చూర్ణించి అందు గోమూత్రము, ఆవనూనె కలిపి శరీరానికి లేపనంచేసిన పేలు, ఈపి, చీరపేలు నశించును.
- పసుపుముద్ద, కర్పూరము, ఘానుపసుపు సమభాగాలుగా కలిపి నూరి తలకు పట్టించి ఎండలో జుట్టుఆరబెట్టి గంటతర్వాత స్నానంచేసిన పేలు హరించును.
- జామ ఆకులను నీళ్ళతో మరగకాచి తలంటుకుంటే పేలు చచ్చును.

## పైత్యహరములు

- అల్లము అన్ని పైత్యములను హరించును. పచ్చడి పైత్యవాతహరి.
- అనాసపండు, అరటిపండు మేహశాంతి.
- ఆవు వెన్న మేహపైత్యమును హరింపచేయును.

- ఆరిగలు పైత్యాన్ని హరిస్తవి. విరుగుడు అన్నము, పాలు.
- ఆల్‌బఖరా కషాయం పైత్యజ్వరము నణచును. తింటే ఆరోగ్యం.
- ఇందుపగింజలు సన్నని ముక్కలుగకోసి 1/2 తు॥, గిద్దెడు ఆవుపాలలో రాత్రి నానబెట్టి, ఉదయం దానిని తినిన పైత్యహరము.
- ఉసిరికాయపచ్చడి, ఊరగాయ పైత్యహరము.
- యాలుకలు పైత్యహరము.
- కంచుభస్మము పైత్యశ్లేష్మ రోగాలను పోగొట్టును.
- కంపిల్లకము (వసంతగుండ) లోపలికిచ్చిన పైత్యముల నణచును.
- కొతిమేర కూరలలో తరచు వాడిన పైత్యహరము. సువాసన, రుచి.
- గోంగూర, గులాబిపువ్వులు, ఖర్జూరకాయ, గాజరగడ్డలు, చింతపొట్టు పైత్యహరములు.
- పాతకందులు వేయించినపప్పు అన్ని రోగాల్లో వాడవచ్చు. విరుగుడు నెయ్యి.
- రాగిఅంబలి పిండితో చేయబడినది పైత్యాన్ని పోగొట్టును. పలచగా చేయబడి, అంబలిలో మజ్జిగచేర్చిగాని, చేర్చకగాని ఉదయం కాఫీ బదులుగా వాడవచ్చు.
- నెయ్యి, పటికబెల్లంపొడి సమభాగాలుగా కలిపి సేవించి, పాలు త్రాగిన పైత్యం తగ్గును.
- సింగరేణిచెట్టు వేరు రసం మజ్జిగలో కలిపి త్రాగిన పైత్యహరము.

## పొక్కులు

- ఉత్తరేణి సమూల రసం పొక్కులను జయించును.
- ఉసిరపండ్ల రసం చిక్కగాకాచి దానిని పూసిన పొక్కులు తగ్గును.
- కర్బూజపండు విత్తుల చూర్ణముగాని, కషాయముగాని యిచ్చిన పొక్కులు హరించును.



- కానుగనూనె దేహమునకు పూయుటవలన పొక్కులు పోవును.
- గాడిదగరప ఎండిన ఆకుల తేలిక కషాయము వాడిన పొక్కులు హరించును.
- గొర్రె మూత్రము పొక్కులను హరింపచేయును
- గ్రంధి తగరము బిడ్డల పొక్కులను పోగొట్టును.
- తిప్పతీగ నీలిమందున్ను అక్కి అనే వ్యాధిని పోగొట్టును.
- తెల్లగన్నేరు వేరు నూరి నేతిలోగాని, నూనెలోగాని, ఉడికించినదిగాని, గంధంగాని, నూరినదిగాని పైన పూయుటవలన పొక్కులు మానును.
- నవాసాగరము ఎర్రపొక్కులను పోగొట్టును.
- వక్కచెట్టు పాలురాసిన బొబ్బలు హరించును.
- పారిజాతపుచెట్టు ఆకులరసం తలమీద పొక్కులను హరించును.
- వేపాకు రసం సూదితో పొడిచినట్లుండే పొక్కులను మాన్పును.

## పొట్టను మృదువు పరచునవి

- ఎండు అంజీరపండు, అక్రోటు, అరటిపండు, కోడిగ్రుడ్డు, కోడి మాంసము, జామపండు ఇవి పొట్టను మృదువుపరచును.
- అల్లము పొట్టలోని వాతమును హరించి మృదువుపరచును.
- కాఫీ పొట్టను మృదువుచేయును.
- కుక్కవాయింట సమూలము నీళ్ళలో వేసి కషాయముకాచి ఇచ్చిన ఆకలిపుట్టించి, పొట్టను మంచిస్థితిలో ఉంచును.
- తెల్లగుగ్గిలముగాని, రత్నపురి గుగ్గిలముగాని లోపలికిచ్చిన రక్తము శుభ్రపరచి పొట్టకు బలము, మృదువు నిచ్చును.
- గాజరగడ్డలు (కేరటుదుంపలు) పొట్టకు బలము. మృదువుపరచును.

- చలవ మిరియాలు (తోకమిరియాలు) పొట్టకు బలము. సౌమ్యపరచును. పుండ్లను మాన్పును.
- తెల్లగలిజేరు కూర పొట్టకు బలము. మృదువుపరచును.
- ద్రాక్ష శుభ్రమైన రక్తము పుట్టించి పొట్టను మృదువుపరచును.
- నువ్వులు కడుపును, మలద్వారమును మృదువుపరచును.
- నల్లతుమ్మజిగురు పొట్టను, గొంతుకను మృదువుపరచును. (ఔషధములలో కలుపుదురు)
- లేత బూడిదగుమ్మడి పొత్తికడుపును శుభ్రపరచును.
- శనగలు ఎండినవి, వేయించనివి పొట్టను మృదువుపరచును. ఆకలి పుట్టించును.

## పొట్టలోని వాతము

- సంపెంగ పువ్వుల తేలిక కషాయము 60తు॥, 7తు॥ పువ్వులు వేసి ఉంచి నీళ్ళు వడపోసిన తేలిక కషాయమగును. పై ప్రకారము వేసి సగమిరగకాచిన కషాయము 4 తు॥లు మోతాదు పొట్టలోని వాతము హరించును.
- సోపు వాతమును హరించును.
- వేపపువ్వు వాతమును అణచును. నేతిలో వేయించి ఉప్పు-కారం కలిపి తినుట.
- వెలగచెట్టు ఆకురసము పొట్టకు సత్తువ. వాతము హరించును. జీర్ణశక్తి నిచ్చును.
- వెర్రిపుచ్చకాయకు సన్నని రంధ్రం చేసి అందులో కొన్ని మిరియాలు దూర్చి రంధ్రం మూసి, చీలమన్ను ఇచ్చి పొయ్యి సమీపమున గొయ్యి త్రవ్వి అందులో కాయ ఉంచి, వేడిబూడిద పైనపోయుచు కొన్ని దినములుంచి తర్వాత బయటకుతీసి మిరియాలు ఎండించి వాడిన



గర్భములోని వాతము వెడలించును. రేవల్ చిన్నిదుంపను గూడ ఇలాగే వాడవచ్చు.

- వాకుడు చెట్టు తెలుపు పువ్వులది సమూల రసం, కషాయం వాతము వెడలించును.
- రేలపండు గుజ్జు వాతపైత్యము హరించి, బలం చేకూర్చును.
- మిరియాలు చితుకగొట్టి దానితో సమంగా వాముగాని, లవంగాలు గాని గరిటలో వేసి, మాడిపోయేట్టు చేసి దానిలో నీళ్ళుపోసి వడకట్టి ఆ నీళ్ళు ఇచ్చుచుండినగాని తగిన ఔషధానికి అనుపానంగా ఇచ్చిన పొట్టకు బలము. కడుపులోని వాతమును వెడలించును.
- పోకల చూర్ణము వాతమును హరించి, కడుపులోని వాతమును తలకెక్క నీయదు.
- పెద్దజీలకర్ర పొట్టలోని వాతమును పోగొట్టును.
- పుదీన సమూల కషాయము వాతదోషము హరించును.
- నారింజపండు తొక్కల చూర్ణము, కషాయము కడుపులోని వాతం వెడలించును.
- దాల్చినచెక్క పొట్టలోని వాతము వెడలించును.
- ధనియాలు పొట్టలోని వాతమును తలకెక్కనీయదు.
- తమలపాకులు పొట్టకు బలముచేయును. ఆకలిపుట్టించును. వాతము పోగొట్టును.

## పొడిదగ్గు

- అతిమధురం (యష్టిమధుకం) నోటిలో పెట్టుకొని చప్పరించుచుంటే దగ్గు తగ్గును.
- కరక్కాయ పెచ్చును నోటిలో వుంచుకొని పూట మ్రింగుతున్న దగ్గును హరించును.

✪ కరక్కాయ పిందెలను నోటిలోవుంచుకొని ద్రవం మ్రింగుచున్న దగ్గు తగ్గును.

✪ గాడిదపాలు త్రాగిన పొడిదగ్గు తగ్గను.

✪ గసగసాలు పంచదారతో 8 గ్రాములు తినిన పొడిదగ్గు తగ్గును. (8 డ్రాములు = ఔన్సు)

✪ తెల్ల తామరదుంప వేడివలన వచ్చిన దగ్గును పోగొట్టును.

✪ పటికపంచదార దగ్గును ఉపశమింపచేయును.

✪ తాజావెన్న దగ్గును పోగొట్టును.

✪ మొమ్మయి అడవిరేగుకాయల రసముతోగాని, నీళ్ళు-తేనె కలిపి కాచినవి గాని, పాలు-తేనె కలిపి కాచినవిగాని పూటకు 2 గ్రా॥లు చొ॥న 3రోజులు ఉదయం, సాయంత్రం పుచ్చుకున్న తగ్గును.

✪ రాతినార భస్మం 1 చిన్నం పొడిదగ్గును హరించును.

✪ వస మృదువైన చూర్ణము 2గ్రాము వేడి ఆవుపాలతో సేవించిన హరించును.

✪ శంఖజీరకము (బలపపురాయి, తెల్లగా, మృదువుగావుండి విరిచిన మెరయును) పంచదారలోకలిపిగాని, వెన్నతోగాని, ఇతర అనుపానము లతోగాని ఇచ్చిన వేడివల్లకలుగు దగ్గులు ఉపశమించును.

## ప్రమేహ హరములు (గనేరియ)

✪ అరటిపండులో గంధం చూర్ణంవేసి పుచ్చుకొనిన సెగరోగములు హరించును.

✪ అరిగగడ్డి కాల్చిన బూడిద, జీలకర్ర, నల్లజీలకర్ర సమంగా కలిపి పూటకు 1/3 తు॥ చొ॥న పంచదార కలిపి పుచ్చుకొనిన తెల్లసెగ తగ్గును.

✪ ఈతపువ్వు పంచదారలో కలిపి పూటకు 1/2 తు॥చొ॥న సేవించిన తెల్లసెగ హరించును.



✪ యాలుకలు, గుగ్గిలము సమభాగంగా చూర్ణించి పూటకు 1/4 తు॥ చొ॥న పటికపంచదారతో తీసుకొనిన హరించును.

✪ ఉస్తి ఆకు, మిరియాలు నూరి, కుంకుడుగింజంత మాత్రలు చేసి 3రోజులు తినాలి.

✪ ఎర్రపత్తి ఆకుపసరు 1 తులం చీనాపంచదారతో తినిన తగ్గును.

✪ ఉత్తరేణి, బూడిదపెరడాపు కలితోనానబెట్టి పుచ్చుకొనిన తగ్గును.

✪ ఆరుదొండ వేరుచెక్క తులం, బెల్లము నూరి నీళ్ళతో త్రాగాలి. వేయించిన ఉప్పు, పెసరపప్పు, ఆవుమజ్జిగ పథ్యముగా తీసుకోవాలి.

✪ ఏనుగపల్లేరు సమూలము 20తు॥ కొంచెం నీళ్లలోవేసి పిసికి, వడియకట్టి కొంచెం చక్కెరతో కలిపి పుచ్చుకొనిన ఎర్రసెగ హరించును.

✪ ఎర్రగొబ్బి ఆకు నూరి పూటకు 1/2 తు॥ పుచ్చుకొనిన ఎర్రసెగ హరించును.

✪ ఎర్ర చంద్రకాంత దుంప, పిప్పసత్తు (చిల్లగింజలు) చిగుళ్ళు ఎండించి సమభాగాలుగ చూర్ణించి పూటకు 1/4 తులం ఆవునెయ్యి-చక్కెర కలిపి పుచ్చుకోవాలి.

✪ ఎర్రకలువల దుంపల చూర్ణం, చెముడుకాడలు కాల్చిన భస్మము సమంగా కలిపి పూటకు 1/4 తు॥ చొ॥న చెక్కెరతో పుచ్చుకోవాలి.

✪ యాలుకలు, చలవ మిరియాలు, ఎర్రచంద్రకాంత దుంప సమభాగాలుగ చేసి పూటకు 1/4 తు॥ చొ॥న చక్కెరతోతినిన ఎర్రసెగను పోగొట్టును.

✪ యాలుకల చూర్ణము 3 తు॥ చలవ మిరియాల చూర్ణము 2తు॥, వెలిగారం చూర్ణం 1తు॥ ఇవి మర్రిఊడల రసంతో 4 రో॥లు మర్ధించి పూటకు 1/4 తు॥ సేవించిన తెల్లసెగ హరించును.

✪ కర్పూరశిలాజిత్తు 5గ్రా॥లు కొబ్బరినీళ్ళలో కలిపి త్రాగిన తగ్గును.

✪ కానుగ చెట్టు వేరురసం, కొబ్బరిపాలు, సున్నపునీరు సమభాగాలుగ కలిపి త్రాగాలి.

- ఆబువ్వ వేరురసం, ఆకులరసం, కషాయం కుసుమప్రమేహ వ్యాధులను హరించును.
- ఉసిరిక పచ్చిమానుచెక్క, పసుపు సమంగానూరి తేనెతో 7,8 పూటలు ఇచ్చిన సెగరోగము తగ్గును.
- ఎలుకచెవికూర సమూలము నూరినముద్ద 1/2 తులం సెగరోగం పోగొట్టును.
- అరటిపండులో చందినీ అత్తరు 2 చుక్కలు వేసి తినిన సెగవ్యాధి హరించును.
- కలబంద మట్టలోని గుజ్జు 3తులాలు, మిరియాలు 2 తులాలు, చక్కెర 6 తులాలు, గంధంపొడి 1తులం కలిపి పుచ్చుకొనిన తెల్లసెగ నివారణ. పథ్యము ఆవుమజ్జిగ, అన్నము.
- కుంకుడుకాయంత సున్నము ఆవువెన్నతో పుచ్చుకొనిన తగ్గును.
- కొబ్బరి, నువ్వులు, జీడిగింజలు, పాతబెల్లము సమభాగాలుగ తీసి మర్ధించి పూటకు 1/2 తులం పుచ్చుకొనిన పచ్చసెగ హరించును.
- గచ్చ చిగుళ్ళు నూరి పూటకు 1/4 తులం సేవించిన హరించును.
- గాడిదగరపాకు, తెల్ల-నల్ల జీలకర్ర, యాలుకలు, చలవమిరియాలు సమంగా తీసుకొని నూరి పూటకు 1/4 తులం పుచ్చుకొనిన సెగ హరించును.
- చంద్రకాంత పసుపుదుంప, గాడిదగరపాకు సమభాగాలుగ కలిపి చూర్ణించి పూటకు 1/4 తులం చీనాపంచదారతో పుచ్చుకొనిన పచ్చసెగ హరించును.
- చక్కరకేళిరసం తీసి, చిన్నపిడతలో ఈ రెండు పోసి శీలమన్ను ఇచ్చి, 40 పిడకలతో పుటంపెట్టి. భస్మమగును. ఈ భస్మం చీనాపంచదారతో పూటకు తులం పుచ్చుకోవాలి.



- చిర్రికూర రసము ఔన్సు పాలలో కలిపి త్రాగిన గనేరియా వ్యాధి తగ్గును.
- చిన్నపల్లేరు కాడల కషాయము, చూర్ణము, సమూలముగా సెగను హరిస్తుంది.
- జిల్లేడు ఎండిన పువ్వుల చూర్ణము 1గ్రా॥ పాలు-పంచదారతో సేవించాలి.
- తిప్పతీగ రసంగాని, కలబంద రసంగాని, గురివింద గింజ ఆకుపొడిగాని కలకండతో కలిపి తినిన గనేరియా తగ్గును.
- తెల్లగురివింద ఆకు, గాడిదగరపాకు, ఉచ్చింత ఆకు, కోడిగ్రుడ్డు తెల్లపొన నూరి తినాలి. 3పూటలు పథ్యము. అన్నము వట్టిది తినాలి. కఠిన పథ్యము.
- దూసరితీగ ఆకురసం 10తు॥లు నీళ్లలోవేసిన పిసికిన గడ్డకట్టును. ఆ గడ్డలో పటికబెల్లంపొడి, పాతాళగరుడదుంప చూర్ణము కలిపి తినిన సెగతగ్గును.
- నేలఉసిరిక తెల్లది సమూల రసము సెగను హరించును.
- పిచ్చికుసుమ సమూల రసములో కలకండకలిపి తినిన సెగవ్యాధి హరించును.
- మామిడిఅల్లము దుంపను తినిన సెగరోగము హరించును.
- సీమఅవిశ విత్తుల కషాయంలో పాలు-పంచదార కలిపి పుచ్చుకున్న సెగజీర్ణించి, మూత్రనాళములవాపు పోవును. (రంగులలో దీని నూనె వాడెదరు).
- చెరుకురసం, తేనె కలిపి త్రాగిన ప్రమేహము తగ్గును.
- రత్నపురుష (నేలకొబ్బరి) (లేహ్యము) వేరు కషాయము రెండు పూటలు పుచ్చుకొనిన తగ్గును.

## ప్రేగులు

- అనుములు ఉడికించిన పప్పు ప్రేగులలోని పుండ్లను మాన్పును.
- ఇనపగోలు గింజలు ప్రేగులలోని పుండును ఉపశమించును.
- కోడిగ్రుడ్డు, గాడిదపాలు, లవంగాలు, ప్రేగులకు బలకారులు.
- కామంచిపూరితో చేసిన నూనె లోపలికిచ్చిన ప్రేగులు బలపడును
- తుమ్మచెక్కపొడి కరక్కాయపొడి వేడినీళ్ళతోకలిపి త్రాగిన మానును.
- అరటిపండు బాగా మగ్గినది నేతిలో ముంచి తినిన ప్రేగులకు పూత తగ్గును.
- ధనియాల రసము ఉదయము, సాయంత్రము త్రాగిన ప్రేగులకు మేలు చేయును.
- చలవమిరియాలు చూర్ణము డ్రాము నీటిలో కలిపి త్రాగిన మేలు.
- చామంతిపుష్పముల తేలిక కషాయము 2 తు॥ ప్రేగులకు మిక్కిలి అనుకూలము చేయును.
- చిక్కని టీ డికాక్షను ప్రేగులలోని వ్రణాలకు, జఠరరసానికి, రక్తహీనతకు మేలుచేయును.
- చేదు బాదంపప్పుతో అత్తిపండు కలిపి ఇచ్చిన ప్రేగులలోని నొప్పి శమించును.
- పాటలగ్రంధి (బూడిదరంగు కాడ తీగ) ప్రేగులకు మేలుచేయును.
- పావిలకూర (పెద్ద, బొడ్డు, గంగ రకాలు) విత్తుల చూర్ణము 10గ్రాములు ప్రేగులలోని పొరరోగముల బాపును.
- మొమ్మయి జీర్ణకోశమున నంటియుండు ప్రేగుగట్టిపడు రోగమును హరించును.
- వెన్న, ద్రాక్షపండు ప్రేగులలోనుండు కఠిన వస్తువుల తీసివేయును.



- రూమిమస్తకి (చెట్టుజిగురు) వేడినీళ్ళతో 2 గ్రాములు తీసుకొనిన ప్రేగులకు బలము.
- షాజిర నీళ్ళతోగాని, సిరకాతోగాని పుచ్చుకొనిన సత్తువచేయును.
- సునాముఖి కర్జూరకాయతో పుచ్చుకొనిన ప్రేగులలోని దుర్వాసన నివారించును.

## బలకారులు

- అక్రోటు వాతశరీరులకు మేలు, పొట్టకు బలం, జీర్ణశక్తి, గుండెకు బలము.
- అడవిదుంప ఆకురసము బలము.
- అటుకమామిడి వేరురసము, కషాయం చూర్ణం బలము, విరుగుడు చింతపండు పులుసు.
- ఉసిరికాయలు బలము, చలవ, బుద్ధికి బలము, వీర్యపుష్టి.
- అడవిపంది, ఊరపంది, అడవిపావురము, కోడిపుంజు మాంసము బలము.
- ఊడుగ వేరుపట్ట చూర్ణంచేసి పూటకు 1గ్రా॥ తేనెతో కలుపుకొని సేవించిన బలము.
- కంచిమేకపాలు 1/2 ఔన్సు రోజుకు ఒక పూట త్రాగిన బిడ్డలు బలవంతులగుదురు.
- కిస్మిస్, కుంకుమపువ్వు, కర్బూజా, తేనె, ద్రాక్ష, తేయాకు బలము.
- కారెటుదుంప, కాఫీ, కొబ్బరి, యాలుకలు బలము.
- పెన్నేరుదుంప చూర్ణము, నేలతాడి చూర్ణము 1:2 భాగములుగ కలిపి నూరి పూటకు తు॥ చొ॥న కప్పుపాలలో కలిపి రెండుపూటలు త్రాగిన బలము.
- రూమీమస్తకి కుందుర్కుషముతో కలిపి తినిన జ్ఞాపకశక్తి, బుద్ధికి, హృదయమునకు బలమిచ్చును. మోతాదు 1గ్రా॥. రూమీమస్తకి

సాలామిశ్రితో తినిన చాలా బలము. వేడినీటితో తినాలి.

- మామిడిపండు బలకరమైనది. పాకం శరీరపుష్టినిస్తుంది.

## బహిష్టునొప్పి

- అత్తపత్తి ఆకు 1భాగం, పటికబెల్లం 2 భాగాలు కలిపి పూటకు ఉసిరికాయంత రెండుపూటలు సేవించిన ఆగిన బహిష్టు క్రమబద్ధమవుతుంది.
- ఇందుపగింజంత సున్నము (రాతి) చిన్న ఉసిరికాయంత వెన్నలోగాని, చింతపండులోగాని, బెల్లములోగాని పొదిగి స్త్రీ బహిష్టు 3 దినాలు ఉదయం తినిన రుతుశూల తగ్గును.
- ఏనుగుపల్లేరు కాయలు చితుగగొట్టి రసముతీసి మెత్తనిపంచదార కలిపి రెండుపూటలు సేవించిన స్త్రీల ఋతుక్రమం మెరుగుపడును.
- కొండకసివింద (జిట్టవరగోగు, జగ్గీకాలీమిర్చి) వేరు పాలతో నూరి ముద్ద చేసి 1/2 తు॥ ఆవుపాలతో 3 పూటలు ఉదయం పుచ్చుకొనిన రుతుశూల నివారణమగును.
- కరకపెచ్చులు, రసాంజనము, ఉసిరికాయలు సమముగా తీసుకొని నూరి కుంకుడుగింజంత మాత్రలు చేసి రెండుపూటలు తీసుకొనిన బహిష్టు నొప్పి తగ్గును.
- గురువిందాకులు, బెల్లము 8 తులాలు కలిపి నూరి రెండుపూటలు సేవించిన బహిష్టునొప్పి తగ్గును.
- జిల్లేడుపువ్వులను నీడన ఆరబెట్టి చూర్ణించి పూటకు 4గ్రా॥ పటికబెల్లం పొడిలో కలుపుకొని రోజుకు రెండుపూటలు సేవించిన బహిష్టు ఆగిపోయిన స్త్రీలు మరల బహిష్టు అగుదురు.
- తెల్లగుగ్గిలము, పెన్నేరుచూర్ణము, పటికబెల్లం సమంగా కలిపి సీసాలో భద్రపరచి పూటకు గ్రాము చొ॥న రెండుపూటలు శీతల పానీయముతో తీసుకొనిన అధిక ఋతుస్రావము అరికట్టి క్రమబద్ధమగును.



- నీరుల్లి 5తు॥ తీసుకొని ముక్కలుగా తరిగి, శేరునీళ్లలోవేసి 1/2శేరు అగువరకు మరగబెట్టి, వడపోసి అందులో 3 తులాల బెల్లమువేసి రోజుకు మోతాదు చొ॥న సేవించిన సక్రమ బహిష్టు అగును.
- నేలగొలివిడి (నేలగురుగు, నేలవురుము) రుతుశూలకు దీనిసమూల చూర్ణము 1భాగం, శంఖభస్మం 1/2భాగం, కర్పూరశిలాజిత్ భస్మం1/2 భాగం ఈ ప్రకారం కలిపి నూరి సీసాలో వుంచుకొని బహిష్టు అయిన మొదలు 3 దినాలు రెండుపూటలు బియ్యపు కడుగుతో పూటకు 2 తు॥ చొ॥న 2-3 బహిష్టులకు వరుసగా యిచ్చిన ఋతుశూల పోయి, సంతానవతులగుదురు. (బియ్యపు కడుగులో కలిపి 3 దినాలు రెండు పూటలు ఇవ్వాలి).
- పురుగుడుచెట్టు వేరును 1-1/2 తులం తీసుకొని పాలతోనూరి, ఆ మిశ్రమం అరకప్పుపాలతో సేవించిన వయస్సు పెరిగినా రజస్వల కానివారు రజస్వలగుదురు.
- మంజిష్ట చూర్ణం 1/2తులం వేడినీళ్ళు అనుపానంగా రోజుకు రెండు పూటలు సేవించిన ఆగిపోయిన బహిష్టు మరల క్రమముగా అవుతుంది.
- మిరియాల చూర్ణం 1/2 తులం, నేల ఉసిరిక ఆకు 1/2 తులం, తురకవేపాకు 1 తులం, తురకవేపాకు రసంతో మెత్తగా నూరి కుంకుడు గింజంత మాత్రలు కట్టి పూటకు 2 మాత్రలు బహిష్టయిన 3 దినములు ఉదయం, సాయంత్రం మంచి నీళ్ళతో సేవించి, పాలు అన్నము, గంజి, అన్నము ఉప్పులేకుండ తినిన కఠిన ఋతుశూల పోవును.
- వావిలివేరు పైపట్ట 2 తులాలుకొట్టి 2 శేర్లనీటిలో కాచి, 1/4శేరు మిగిలేటుల మరిగించి రాత్రి పడుకునేముందు త్రాగిన మరునాడు బహిష్టు అగుదురు. 4-5 సార్లు ఇలా త్రాగిన బహిష్టు క్రమంగా అవును.

- రజస్వల అగుటకు నల్లనువ్వులు 5గ్రా॥లు, బెల్లము 5 గ్రా॥ కలిపి మెత్తగా నూరి తినిన రజస్వల అగును.
- స్త్రీ బహిష్టు 3 దినాలలో ఉదయం పూటకు తులం తురకవేపాకు రసంలో 5 గ్రాముల మిరియాల చూర్ణము కలిపి ఇచ్చిన రుతుశూల కట్టును. పప్పు, నెయ్యి, అన్నము, పాలు పథ్యము నాల్గుదినాలు.

## బాలపాప

- ఇంగువ 11/2 తులాన్ని, 2 ఔన్సుల వేడినీటిలో వేసిన నీరు ఆగును. ఈ నీటిలో ఒక స్పూను ఇచ్చిన అపస్మారము తగ్గును. ఇలాగే ఇస్తుండాలి.
- ఆకుజెముడు ఆకురసం బాలపాప చిన్నెరోగము పోగొట్టు. సుకుమారులకు వాడరాదు. మోతాదు ఎక్కువైన చంపును. విరుగుడు నీరుల్లిరసము. వెన్న చన్నీటిలో కలకండ కలిపిన పానకము, పొక్కిన చోట చింతాకు నీటితో నూరి రాయుట.
- దుష్టపుతీగ వేరు నూరి లోపలికిచ్చిన తగ్గును. 6 గ్రా॥మోతాదు.
- మూర్కొండ ఆకుపసరు ముక్కులో, కళ్ళలో పిండిన బాలపాప చిన్నెలు పోవును.
- మాల్కంకిణి గింజల చూర్ణం గ్రామువరకు తేనెలో కలిపి ఉదయం సాయంత్రం సేవించిన అసాధ్యం సాధ్యమౌతుంది.
- దిరిశెనచెట్టు వేరు పైపట్ట చూర్ణము 1/4 - 1/2 గ్రామువరకు నీటిలో వేసి త్రాగించిన ఎపిలెప్సి సమూలంగా హరించును. ఈ రెంటికి అన్ని రకాలు తగ్గును.
- మొమ్మయి 1గ్రాము దవనం, మరువం కషాయంతో లోపలకిచ్చిన తగ్గును.
- సదాపాకు నలిపి ముక్కులోపిండిన బాలపాప చిహ్నాలు తగ్గును.
- తెల్లజిల్లేడు పండుటాకుల రసం ముక్కులోపిండిన బాలపాప తగ్గును.



- ఆకుజెముడు ఆకురసము 3 చుక్కలు, తేనె 3 చుక్కలు కలిపి ఇచ్చిన చిహ్నాలు పోవును.
- వంకాయకు కన్నంచేసి తు॥ ముద్దకర్పూరం లోపలపెట్టి కుమ్ములో ఉడికించి వంకాయతోసహా నూరి మిరియపు గింజంత మాత్రలుచేసి ఉదయము అల్లపురసముతోను, సాయంత్రం జీలకర్రరసంతోను ఇచ్చిన లివర్ స్ప్లీను పూర్తిగ తగ్గును.
- మిరియాల తేలిక కషాయం పుక్కిలించిన చిరునాలుక పోవును.

## బిడ్డల అజీర్తి

- ఓమము, లవంగాలు, వాము, మిరియములుగాని గరిటలో బాగా మాడ్చి అందులో 3తు॥ నీళ్ళుపోసి, వడగట్టి యిచ్చిన అజీర్తి హరించును.
- అతివస 4గ్రా॥ చూర్ణము విరోచనములు కట్టించును.
- ఈశ్వరి కషాయము 1తు॥ విరోచనములు కట్టించును
- కృష్ణతులసి ఆకురసంలో అల్లపురసంగాని, శొంఠిరసంగాని కలిపి ఇచ్చిన హరించును.
- పచ్చిమారేడుకాయలు చిన్నచిన్న ముక్కలుగ కోసి, బాగా ఎండిన తర్వాత పొడరుగా చేసి 1-2 గ్రా॥ మజ్జిగలోగాని, పంచదారతోగాని త్రాగించిన పిల్లల అజీర్తి హరించును. అతిసారము, రక్తాతిసారము అయాతిసారము హరించును.
- పిన్నసదాప చూర్ణము బిడ్డల అజీర్తి పోగొట్టును. 4 గ్రాముల మోతాదు
- బొక్కెన అకు వెచ్చచేసి తేలిక కషాయం ఇచ్చిన అజీర్తి పోవును.
- భూతాంకుశము ఆకు పసరుగాని, తేలిక కషాయముగాని, అజీర్తిని పోగొట్టును.

- భూతపిల్లిగడ్డ చనుబాలలో అరగదీసి చంటిపిల్లలకు పోసిన అజీర్తి హరించును.
- మునగ ఆకు రసములో కొద్దిగ ఉప్పుకలిపి ఇచ్చిన బిడ్డల అజీర్తి హరించును.
- వస శిశువుల అజీర్తి మాన్పును. చితుకగొట్టిన వస 2తు॥లు 14ఔన్సుల నీళ్ళలోవేసి చేసిన తేలికకషాయము పూటకు 2 ఔన్సుల చొ॥న 3పూటలు ఇచ్చిన అజీర్ణము హరించును.
- సదాపచెట్టు పచ్చి ఆకులతోగాని, ఎండు ఆకులతోగాని తేలిక కషాయం అజీర్తిని పోగొట్టును.

## బిడ్డల కడుపు పెరుగుట

- కోదాటికాయ గంధము తీసి కడుపు పెరిగినవారికి 1-2 గ్రా॥ పాలతో ఇచ్చిన తగ్గును.
- కృష్ణతులసి ఆకుల తేలిక కషాయము బిడ్డల పొట్టకు బలము. రోగముల నణచును పొట్టలోని వాతము హరించును.
- అజామోదము, దుంపరాష్ట్రము, శొంఠి కలిపి నీళ్ళతోనూరి, రసం తీసి, పొంగించిన రసముపోసిన బిడ్డల కఫము కడుపుబ్బరము నయమగును.
- ముసాంబరము వేడినీళ్లలో చిక్కగ కలిపి తమలపాకులకుపూసి కడుపుకు కట్టిన, పొత్తికడుపుకు పట్టువేసిన కడుపుబ్బరము, విరోచనబద్ధకము నివృత్తించును.
- పుదీన నల్లమిరియాలతో పుచ్చుకొనిన అజీర్తి పోగొట్టును. చలికాలము బిడ్డల పొట్టలోని వాతమును హరించును.
- నేలతాడి చూర్ణము తులసిఆకు రసంతో కలిపి ఇచ్చిన బిడ్డల కడుపు నొప్పులు నివృత్తించును.



## భయహరములు

- లవంగము హృదయములోని భయమును పోగొట్టును.
- ఆకుపత్రి (ముద్దదాల్చిన ఆకు) చూర్ణం, కషాయంత భయము, పిరికితనం పోగొట్టును.
- బోడతరము సమూలము నీడన ఎండించి చూర్ణించి, పంచదార కలిపి ఉదయం 5గ్రా॥లనుండి 20గ్రా॥ల వరకు క్రమముగా హెచ్చించుతూ 20-40 దినాలు పుచ్చుకోవాలి. (ముండి, శ్రావణి అంటారు).

## బిడ్డల జ్వరములు

- అతివస బిడ్డల విరోచనములకు, జ్వరమునకు ఇవ్వవచ్చును. వరుస జ్వరమునకు 5గ్రా॥ చూర్ణం కలిపి నీళ్ళలో కలిపి జ్వరమువదులుటకు ముందు చెమటపట్టినపుడు ఆరంభించి ప్రతి 4-6 గంటలకు ఒకసారి జ్వరములేనపుడు ఇవ్వాలి.
- వాముపాటరు తులం ఇచ్చిన తగ్గును.
- కటుకరోహిణి శిశువుల జ్వరమునకు వాడవచ్చు.
- గోరోజనము శిశువుల జ్వరంను, మాంద్యమును పోగొట్టును. చనుపాలతో గాని, జీలకర్ర తేలిక కషాయంతోగాని ఇచ్చిన దోష జ్వరం నివృత్తించును.
- తమలపాకుల రసం శ్లేష్మము, జ్వరం హరించును.
- పారిజాతపు ఆకురసం బిడ్డల జ్వరం హరించును.
- భూతపిల్లిగడ్డ చనుబాలతో అరగదీసి చంటిపిల్లలకు పోసిన జ్వరం హరించును.
- ములుగోరింట (కోరింత తీగ) ఆకురసం తేనెతోగాని, పంచదార పాకంతోగాని యిచ్చిన జ్వరం హరించును.

- తగిరిసిచెట్టు కషాయం బిడ్డలకు పండ్లువచ్చేప్పుడు వచ్చు జ్వరం హరించును.
- సరస్వతి ఆకును వెచ్చచేసి, మెంతులు వేసి చేసిన తేలిక కషాయం బిడ్డల జ్వరం కట్టును.

## బిడ్డలు త్వరగా మాట్లాడుట

- వసగంధం చిన్నపిల్లల నాలుకకు పూసిన మాటలు త్వరగా వచ్చును.
- సన్నరాష్ట్రము (దుంపరాష్ట్రము, కళింగరాష్ట్రము) బిడ్డలకు తినిపించిన త్వరగా మాట్లాడుదురు.

## భగంధర హరములు

- ఎలుకచెవిచెట్టు సమూల రసంగాని, నూరిన ముద్దగాని భగందరము హరించును.
- కానుగచెట్టు వేరునుండి తీసిన రసం పిచికారీ చేసిన భగందరము పూడి మానును.
- నిద్రగన్నిక సమూలకషాయం లేక చూర్ణం ఆవుపాలతో తీసుకొనిన భగందరము పోవును.
- పాచితీగ (సీతమ్మవారి నూలుపోగు) కాల్చి మసిచేసి, మసికి రెట్టింపు మురదారుశింగు చేరిచ జిల్లేడుపువ్వుల రసంతో మెత్తగా నూరి భగందర వ్రణములకు వేయుచుండిన శీఘ్రముగా మానును.
- మహిసాక్షి గుగ్గిలము బాగా సమ్మెటతో కొట్టి పై ఏవస్తువులతోనైన కలిపి ఇచ్చిన పోవును.
- మొక్కప్రకాయ భగందరమును జయించును.
- మునుగుతామర వేరుగంధం భగందరమునకు పూసిన తగ్గును. ఆకు చూర్ణం పాలతో ఇచ్చిన తగ్గును.